దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ యాదవ్ M.A, M.Ed, M.Phil, L.L.B

విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 271 Issue No : 271 | ది. 6-1-2026 Date : 6-1-2026 | మంగళవారం Tuesday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-

## ప్రపంచంలోనే తెలుగు జాతి గొప్ప శక్తిగా ఎదగాలి

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ప్రపంచ నమూనాగా తెలుగు రాజధాని అమరావతి
- భాష, సాహిత్య,సాంస్కృతిక కార్యక్రమాలకు వెళ్లే కళాకారులకు, కవులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం
- తెలుగు మహా సభల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ వెసలుబాటు
- సంక్రాంతికి పల్లె బాట








**గుంటూరు,జనవరి 5 (వార్తాప్రభ) :** సంక్రాంతి కన్నా ముందొచ్చిన అమ్మ భాష పండుగ తెలుగు మహాసభలు తెచ్చిన ఆంధ్ర సారస్వత పరిషత్ కు అభినందనలు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.. ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నందుకు భవిష్యత్ లో అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం అందిస్తామని హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. తెలుగు నేల తనకెంతో ఇచ్చిందని, తెలుగు ప్రజలు ఎంతో గౌరవించారని, తెలుగు జాతికి ఋణపడి ఉంటా అని నారా చంద్రబాబు నాయుడు ఉద్వేగంగా చెప్పారు. సోమవారం ప్రపంచ తెలుగు మహాసభల ఆంధ్రమేవ జయతే సభలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన జాతిగా తెలుగు వారు ఉండాలని, గొప్ప సంకల్పంతో అందరూ కృషి చేయాలని కోరారు. ప్రపంచానికి ఒక నమూనాగా తెలుగు రాజధాని అమరావతిని తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దని, అభివృద్ధి చెందేందుకు తెలుగు వారు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. తెలుగు భాషకు రెండు రాష్ట్రాలు ఉండటం ఎంతో గర్వకారణం అని, రెండు రాష్ట్రాలు ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కవిత్రయం, అష్టదిగ్గజ కవులు ఎందరో మహానుభావులు తెలుగు వైభవాన్ని చాటి చెప్పారని కొనియాడారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని, తెలుగు భాష కు ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు లాంటి మహనీయులను తెలుగు గడ్డ ఎన్నటికీ మరచిపోదని చంద్రబాబు అన్నారు. ఘన చరిత్ర కలిగిన తెలుగు భాష ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ భాష ఎక్కువ తక్కువ కాదని, పొరుగు భాషలను ప్రేమిస్తూనే మాతృ భాషను కాపాడుకోవాలని కోరారు. తెలుగు యాప్ లను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి దిశగా కృషి చేయాలని కోరారు. మహాసభలకు హాజరైన తెలుగు టీచర్లకు ఆన్ డ్యూటీ గా పరిగణిస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు యూనివర్సిటీ పేరు పొట్టి శ్రీరాములు పేరుపైనే కొనసాగించను న్నట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే కళాకారులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పిస్తాం అని ప్రకటించారు. సంక్రాంతి పండుగ రోజు తెలుగు వారు పల్లె బాట పట్టి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పెళ్ళి తరువాత విడాకుల మాట రాకూడదని, విలువలతో కూడిన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా తపాళా శాఖ రూపొందించిన తెలుగు మహా సభల ప్రత్యేక పోస్టల్ కవర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించి తొలి కవర్ ను గవర్నర్ అశోక గజపతి రాజుకు అందించారు. గోవా గవర్నర్ పూసపాటి అశోక గజపతి రాజు మాట్లాడుతూ మానవీయ విలువలు, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని, భావి తరాలకు సరైన దిశలో అందించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష పరి వ్యాప్తి, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక యుగంలో కొత్తదనాన్ని స్వాగతిస్తూనే విలువలు సంప్రదాయాలు కాపాడుకోవాలని, ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ సాంప్రదాయ సంగీత రూపాలను గ్రంథాలను తెలుసుకునేందుకు తెలుగు భాష తలుపులు ఎప్పుడూ తెరుచుకునే వుంటాయని, తెలుగును ఇంటి నుంచే కాపాడుకోవాలని కోరారు. అమెరికాలో వున్న తాను మూలాలను మరచిపోలేదు, భాషను మరచిపోలేదని చెప్పారు. ఎవరైనా తెలుగు భాషను మరచిపోవడం ముమ్మాటికీ తప్పు అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తొలి గురువులుగా తెలుగు భాష పిల్లలకు నేర్పించాలని సూచించారు. కంప్యూటర్ యుగంలో తెలుగు మరచిపోకుండా ఒక ఉద్యమం లా కృషి చేసి తెలుగు భాష వ్యాప్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## ఎపి వర్సిటీల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుపర్చాలి

- విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించే బోధన కావాలి
- వైస్ చాన్సలర్ల సమావేశంలో గవర్నర్ అబ్దుల్ నజీర్



**అమరావతి,జనవరి 5 (వార్తాప్రభ) :** మన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ 2025 ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని 25 పబ్లిక్ విశ్వవిద్యాలయాలలో, కేవలం ఆంధ్ర యూనివర్సిటీ మాత్రమే తొలి 50లో స్థానం సాధించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్ 100లో ఉంది. ఈ ర్యాంకింగ్స్ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు తమ పనితీరును మెరుగుపర్చడం, టాప్ 100లో చోటు సంపాదించడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. విజయవాడ నోవాటెల్ లో పబ్లిక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ల సమావేశంలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య ప్రస్తుత స్థితి, భవిష్యత్తులో దాన్ని మరింత బలోపేతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై దృష్టి సారించడానికి ఈ సమావేశం ఒక చక్కటి వేదిక. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తృతమైన, సమగ్ర ఉన్నత విద్యా వ్యవస్థను నిర్మించింది. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగి యువత ఉన్నత విద్య ప్రవేశానికి మార్గం సులువైంది. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను ప్రోత్సహించే విద్యా వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయాలి. నాణ్యతను బయటి అవసరంగా కాకుండా, అంతర్గత సంస్కృతిగా చూడాలి. అది రోజువారీ నిర్ణయాలు, దీర్ఘకాల ప్రణాళికలను మార్గనిర్దేశనం చేస్తుంది. స్వామి వివేకానంద చెప్పినట్లుగా "విద్య అంటే మెదడును నింపడం కాదు, మనసును శిక్షణ ఇవ్వడం." అంటే విద్య అనేది భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా మనసును తీర్చిదిద్దడం కేవలం పాఠాలు కంఠస్థం చేసుకోవడం కాదు, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి తెలుసుకునేలా బోధన చేపట్టాలి. తదుపరి సవాలు ఏమిటంటే మన విశ్వవిద్యాలయాల్లో చేరే ప్రతి విద్యార్థి తన విద్యను ధైర్యంగా, నైపుణ్యంతో పూర్తి చేసేలా సహాయం చేయడం. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు, తొలి తరం విద్యార్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలి. సమానత్వం అనేది కేవలం ప్రవేశ గణాంకాల్లోనే కాకుండా... విద్యార్థుల విజయాల్లో, వారి జీవన ఫలితాల్లో కూడా ప్రతిఫలించాలి. ఇప్పుడు మనం అసాధారణ సాంకేతిక పురోగతి యుగంలో జీవిస్తున్నాం. ఈ నేపథ్యంలో, కేవలం డిగ్రీ మాత్రమే సరిపోదు. విద్యార్థులు అనుకూల నైపుణ్యాలు, డిజిటల్ అవగాహన, నిరంతరం నేర్చుకునే సామర్థ్యంతో తీర్చిదిద్దబడాలి. ప్రముఖ తత్వవేత్త నికోస్ కజాంత్జాకిస్ గారు చెప్పిన మాటలను ఈ సందర్భంగా ప్రస్తావించాలని అనుకుంటున్నాను. ప్రముఖ తత్వవేత్త నికోస్ కజాంట్జాకిస్ మాటలను ఈ సందర్భంగా నేను ఉటంకిస్తాను. "ఆదర్శ ఉపాధ్యాయులు విద్యార్థులకు వంతెనలుగా ఉపయోగపడి, తరువాత ఆనందంగా తమ ప్రయాణాన్ని ముగిస్తారు, భవిష్యత్తులో తమ శిష్యులు స్వంతగా వంతెనలను నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారు".

## అసెంబ్లీలో మేడారం జాతర సందడి.. సీఎం, మంత్రులకు ఆహ్వాన పత్రికలు



**హైదరాబాద్ ,జనవరి 5 (వార్తాప్రభ) :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రంగం సిద్ధమైంది. తెలంగాణలోని ములుగు జిల్లా, తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ఈ జాతరను ప్రతి రెండేళ్లకోసారి నిర్వహిస్తారు. ఈ మహా జాతర 2026 జనవరి 28 నుండి జనవరి 31 వరకు 4 రోజులపాటు జరుగనుంది. మహా కుంభమేళా తర్వాత దేశంలోనే అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే జాతర ఇదే కావడంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు మేడారం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పలువురు పూజారులు.. ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి మేడారం జాతరకు ఆహ్వానించారు. ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేసి మహా జాతరకు రావాలని మంత్రులను కోరారు. ఇక ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. ఈ నెల 19న సమ్మక్క-సారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు. సరికొత్తగా అభివృద్ధి చేసిన మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా, పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మితమవుతోంది. సమ్మక్క-సారలమ్మల త్యాగాలు, ఆదివాసీల చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. CIVIL JUDGE
(SENIOR DIVISION) AT VIJAYAWADA
I.P.No.49/2025

Between :
UdataVenkataLakshman Kumar ... Petitioner
And
Kanamarlapudi Om Srinadh and 73 Others ... Respondents
**Respondents : 14, 17, 38, 47, 48, 49, 51, 58, 59, 60 61, 64, 67, 69, 71 and 73**

KoneruVani, W/o. T.S. Prasad, R/o Flat.No.402, Ratnasiri Castel, Vijayanagar Colony, Opp.NACKalyanamandapam, Vijayawada, NTR District. .... (R-14)
KilaruUshaRani, W/o. Late.VenkateswaraRao, R/o. Flat.No. 402, Ratnasiri Castel, Vijayanagar Colony, Opp : NAC Kalyanamandapam, Vijayawada, NTR District. ... (R-17)
KongaraNagasri, W/o. Not Known, Aged about: 55 Years, Occ: House Wife, R/o Flat.No.501, Bharathi Residency, Tulasinagar, Vijayawada, NTR District. ... (R-38)
KolliparaRatnaKishore, S/o. Not Known, R/o. Door.No. 27-23-292/3, Gopal Reddy Road, Vijayawada, NTR District. ... (R-47)
BommisettiJaleswaraRao, S/o.Not Known, R/o Door.No. 27-23-292/3, Gopal Reddy Road, Vijayawada, NTR District. ... (R-48)
TatineniLeela, W/o. Gangadhar, R/o Flat.No.104, Srivellgreen Space Enclave, Tadigadapa, Donka Road, Opp.V.R. Siddhardha, Kanuru, Vijayawada, NTR District. ... (R-49)
KolliparaGuptha, S/o. Not Known, R/o Door.No.27-23-292/3, Gopal Reddy Road, Vijayawada, NTR District. ... (R-51)
SeelamSujatha, W/o. Not Known, R/o Flat.No.402, Dhanekula Residency, Opp A.P. Grameena Bank, Yanamalakuduru, Vijayawada, NTR District. ... (R-58)
MuppallaVijaya, W/o. KutumbaRao, R/o Door.No.64-9-8/4A, 2nd Floor, Airtel Office Road, Patamata Lanka, Vijayawada, NTR District. ... (R-59)
ChekuriIndira, W/o. Not Known, R/o Door.No.64-9-8/4A, 2nd Floor, Airtel Office Road, Patamata Lanka, Vijayawada, NTR District. ... (R-60)
ThotakuraMadhavi, W/o. Sampanth, R/o Flat.No.301, Sri Nilayam, Poranki Center, Poranki, Vijayawada, NTR District. ... (R-61)
MyluJyothi, W/o Sambasivarao, R/o Door.No. 63-2-43, China Ramalayam Beside Road, Patamata Lanka, Vijayawada, NTR District. ... (R-64)
P. Chiranjeevi, S/o. Not Known, R/o Door.No.61-2-260, Opp. Putta Road, Ramalingeswara Nagar, Vijayawada, NTR District. ... (R-67)
KundaviRupa, W/o. Not known, R/o S.V.R. Tiffins, Ramalingeswara Bridge, Beside Ramalingeswara Nagar, Vijayawada, NTR District. ... (R-69)
NamalaAleign Raj, S/o. Not Known, R/o.ShilpaArchana, Flat No.FFB, Beside KogantiAkakamma VMC Park, Opposite to A Convention, Sriram Nagar, Vijayawada. ... (R-71)
VandanapuSrinivas, S/o.Not known, R/o.S.V.R.Tiffins, Padavalarevu Ventana, Beside Ramalingeswara Nagar, NTR District. ... (R-73)

In the above Petition, the Notices could not be served on Respndents 14, 17, 38, 47, 48, 49, 51, 58, 59, 60 61, 64, 67, 69, 71 and 73 in ordinary process. It is ordered by the Hon'ble Court that the Respondents 14, 17, 38, 47, 48, 49, 51, 58, 59, 60 61, 64, 67, 69, 71 and 73 should appear in person or thourgh counsel on dated 20-01-2026 at 10:30 AM Sharp, before the above said Hon'ble Court, otherwise next step will be ordered by the Hon'ble Court.
**Hearing Date: 20-01-2026**
(BY COURT ORDER)
**V. Venkata Naga Raju**
**Koonala Mani Kumar**
Advocates
Vijayawada. Cell No.9391340034, 9866696377.
05-01-2026

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి

- ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కలిసికట్టుగా కృషిచేయాలి
- మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**మైలవరం,జనవరి 5 (వార్తాప్రభ) :** ఆరోగ్య ఆంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోం దని, ఈ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యాధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.మైలవరం పట్టణంలో ని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)ను కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాల ను కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రి వార్డులు, ప్రసూతి విభాగం, ల్యాబ్, ఫార్మసీ తదితరాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాల ని,రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు, సమైక్యత అవసరం : ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి,జనవరి 5 (వార్తాప్రభ) :** గంగ-కావేరి కలవాలని, దేశంలో నీటి సమస్య పోవాలన్న ఏపీ సీఎం చంద్రబాబు - తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు గోదావరి జలాల గురించి మాట్లాడారు. తెలుగువాళ్లు కలిసుంటే ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చని చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఏపీలో పలు ప్రాజెక్టులు కట్టినట్లు వివరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో తెలంగాణలో కల్వకుర్తి, ఏఎంఆర్, నెట్టెంపాడు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. భీమా ఎత్తిపోతల కూడా చంద్రబాబు హయాంలోనే పూర్తయిందని అన్నారు. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదు : గోదావరిపైనా ఉమ్మడి ఏపీలో అనేక ప్రాజెక్టులు కట్టామని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి 6 వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్లాయన్నారు. గోదావరి నీళ్లు వాడుకుంటే నేను ఎప్పుడూ అడ్డుచెప్పలేదన్నారు. విభజన తర్వాత కాళేశ్వరం కట్టినా గోదావరిలో చాలా నీళ్లున్నాయని అభ్యంతరం చెప్పలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదని, రాష్ట్రానికి నీళ్లు వస్తాయని అనుకున్నానని సీఎం తెలిపారు. గడచిన 40 ఏళ్లుగా 3 వేల టీఎంసీలు గోదావరి నుంచి సముద్రంలోకి పోతున్నాయన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం జరుగుతుంది. ప్రపంచంలో తక్కువ నీటి వినియోగం చేసే దేశం మన భారతదేశమే. ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా గంగా, కావేరి కలవాలి దేశంలో నీటి సమస్య పరిష్కారం కావాలి. ఏపీలో ఉండే నదులన్నీ అనుసంధానం కావాలి. తెలంగాణలో గోదావరి నీళ్లు కూడా వాడుకోవాల్సిన అవసరం ఉంటే వాడుకోవాలి. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు, సమైఖ్యత అవసరమన్నారు.

## "వార్తప్రభ" క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బోడె



**పెనమలూరు, జనవరి 5 (వార్తాప్రభ) :** పెనమలూరు నియోజకవర్గం, తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్ వార్తా ప్రభ దినపత్రిక క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ వార్తాపత్రికలు నేటి సమాజంలోని సమస్యలు, ప్రజల మౌలిక వసతులపై స్పందించాలి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు పత్రికలు వారధిలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు అనుములు ప్రభాకర్, కోయ ఆనంద్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు గా సిరివెళ్ల జయేష్



**పెడన,జనవరి 5 (వార్తాప్రభ) :** గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షునిగా పెడన 19 వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల జయేష్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజు అధ్యక్షతన జరిగిన గుంటూరులో జరిగిన కార్యక్రమంలో సిరివెళ్ల జయేష్ ను ఏపీ రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కాసాని జ్ఞానేస్వర్ ముదిరాజు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతన్ని పలువురు అభినందించారు

# నిరుపేద కుటుంబాలకు వెన్నుదన్నుగా వైసిపి బీసీ నేతలు



**విస్సన్నపేట,జనవరి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో నిరుపేద బీసీ కుటుంబాలకు వెన్నుదన్నుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నేతలు బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంజిని బోయిన సాంబయ్య చెన్నయ్య బ్రదర్స్ పోతురాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేదల అభ్యున్నతికి ఆర్థిక ఎదుగుదలకు వెన్నంటి ఉంటామని వారు తెలియజేశారు.

# వీఆర్వో కుటుంబాన్ని పరామర్శించిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు



**విస్సన్నపేట,జనవరి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వీఆర్వో కే కాంతారావు మాతృమూర్తి కే సరోజిని స్వర్గస్తులు కావడం జరిగింది. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య ) ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గణిత ఉపాధ్యాయుని లక్ష్మకాంతం కు సౌత్ ఇండియా బెస్ట్ అవార్డు



**మండవల్లి,జనవరి 5 (వార్తాప్రభ) :** మండవల్లి మండలం చింతపాడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుని మంగం లక్ష్మకాంతం గారికి మన విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డును అందుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పి రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. విద్య మరియు సామాజిక రంగాల్లో చేసిన సేవకు గుర్తింపుగా ఈ అవార్డులు ఇస్తున్నట్టుగా అవార్డు కమిటీ చెప్పియున్నది. తమ పాఠశాల ఉపాధ్యాయిని ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సంతోషం వ్యక్తం పరిచిన పాఠశాల ప్రధానోపాధ్యాయిని భలే భాగ్యలక్ష్మ మరియు ఉపాధ్యాయ సిబ్బంది..

# ఆరోగ్య కేంద్ర నూతన భవనానికి నిధులు మంజూరు చేయండి..



**కృతవెన్ను,జనవరి 5 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం లక్ష్మపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా లక్ష్మపురం గ్రామ కూటమి నాయకులు సోమవారం శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు తీర ప్రాంత గ్రామాలకు చెందిన 35 వేల జనాభాకు వైద్యానికి సంబంధించి ఈ పరిసరాల ఇదే పెద్దసుపత్రి దీనికి సంబంధించిన పనులు తటస్థంగా ఉన్నందున వాటిని పూర్తి చేసి ఈప్రాంత ప్రజలకున్న వైద్యానికి ఇబ్బందులు లేకుండా చేస్తారని వారు కోరారు ఈ మధ్యకాలంలో హైవే పై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వారికి ప్రథమ చికిత్స చేయాలంటే ఈ ఆసుపత్రి అవసరమని ఈ ఆసుపత్రి అందుబాటులో లేకపోవడంతో సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని వారు తెలియజేశారు వీటికి వెంటనే నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రనీకి అన్ని వసతులు ఏర్పాటు చేయవలసిందిగా కోరరు. ఈ కార్యక్రమంలో లక్ష్మపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులగం చిన్నబ్బులు లక్ష్మపురం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పులగం శ్రీను లక్ష్మపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ రావూరి తాతాజీ కృత్తి వెన్ను మండల కాపు సంక్షమ సేన అధ్యక్షులు శీతాల తాతాజీ కృత్తివెన్ను మండల జనసేన పార్టీ కార్యదర్శి కొప్పినేని ఆదిశేషు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకన నాగబాబు తదితరులు పాల్గొన్నారు

# బీసీ లకు రాజ్యాధికారం కోసం సంఘటితంగా పోరాటం చేద్దాం...

## –విజయవంతం అయిన జాతీయ బీసీ సంక్షమ సంఘం గౌరవ సభ





**పెడన,జనవరి 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ల గౌరవ సభ కృష్ణాజిల్లా అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జునరావు అధ్యక్షతన నియోజకవర్గ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పెడనలో సభ నిర్వహించ బడినది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా 140 పైగా ఉన్న బీసీ కులాలు సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని విశ్లేషణాత్మకంగా వివరించారు. గల్లి నుండి డిల్లీ వరకు బీసీ ఉద్యమం ఎక్కడున్నా పాల్గొంటానని అన్నారు. బీసీ ల కోసం సభలు నిర్వహించడం కానీ సహకారం అందించటం కానీ నా ఆజన్మాంతం చేస్తూనే ఉంటానుపట్టణం నగరములో కొన్ని చోట్ల మాత్రమే కాక రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు స్థాయిలో బీసీ ల కోసం ఉద్యమించాలని అన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురు మూర్తి మాట్లాడుతూ బీసీ లకు రాజ్యాధికారం తీసుకురావడంలో విశేష కృషి చేసిన తెలుగు దేశం పార్టీకి వెన్నెముకగా బీసీ లు నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీ లో పని చేస్తూ తన వంతుగా బీసీ సంక్షమ కోసం కృషి చేస్తాను అన్నారు. కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య). మాట్లాడుతూ బీసీ ల సంక్షమము కోసం పని చేసే రాజకీయ పార్టీలకు బీసీలు అండగా నిలవాలన్నారు. శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తున్న కూటమి ప్రభుత్వంకి బీసీ లు ఎప్పటికీ కృతజ్ఞతగా ఉండాలన్నారు. తాను తన తండ్రి ఎంఎల్ఏ సీటు పొందడానికి గెలుపొందడానికి బీసీ వ్యక్తిగా నేను ఉండటమే కారణమని అన్నారు. రాష్ట్ర మహిళా అధ్యక్షులు రాష్ట్ర ఇంచార్జి వై నూకానమ్మ యాదవ్ మాట్లాడుతూ ..బీసీ ఉద్యమం అనేది భారతదేశంలో సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతుల హక్కులు రిజర్వేషన్లు సమాన అవకాశాల కోసం జరిగే సామాజిక – రాజకీయ ఉద్యమం. రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర రావు మాట్లాడుతూ బీసీ పోరాట లక్ష్యాలు వివరించారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం సహకారముతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ల ద్వారా అన్ని రకాల చట్ట సభకి చెందిన పదవులు నామినేటెడ్ పదవులులో జనాభానిష్పత్తికి అనుగుణముగా సాధించే విధముగా సంఘటితంగా కృషి చేద్దాం అనిపిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ ఉద్యమం అనేది వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం వారి సామాజిక న్యాయం కోసం జరిగే నిరంతర పోరాటం అని వివిధ స్థాయిలలో ఉన్న బీసీ నాయకులు పేర్కొన్న ఈ సమావేశములో రాష్ట్ర ఉపాధ్యక్షులు పామర్తి వెంకటేశ్వరావు కృష్ణా జిల్లా గౌరవ అధ్యక్షులు బొర్రా కాశీ విశ్వేశ్వర రావు(కాశీ) కృష్ణాజిల్లా అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జునరావు ప్రచార కార్యదర్శి బెల్లంకొండ లక్ష్మణ్ పెడన నియోజక వర్గ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు పెడన మండల అధ్యక్షులు మట్టా వెంకటేశ్వర రావు బంటుమిల్లి మండల అధ్యక్షులు కట్టా శేష కృత్తివెన్ను బొమ్మిడి రామకృష్ణ సిరివెళ్ళ సుబ్రమణ్యం, రాష్ట్ర బీసీ నాయకులు పార్టీ వెంకటేశ్వర రావు కాలేపు సూరిబాబు బొర్రా చలమయ్య పరసా ఏడుకొండలు జిల్లా బీసీ నాయకులు వేముల ప్రసాద్ మురాల ఫణి కట్టా సతీష్ కాగిత వాసు బెజవాడ నాగరాజుతాతా వీరబాబు జంపాన ఫకీర్ బళ్ల సాంబశివరావు...తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది

- 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.9.35 కోట్ల మంజూరు
- వెల్వడంలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

**మైలవరం,జనవరి 5 (వార్తాప్రభ) :** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. మండలంలోని వెల్వడం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామాల్లోనే ఆరోగ్య మందిరముల నిర్మాణంతో ప్రజల సమగ్ర ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వీటిద్వారా ఉచిత మందులు, రోగనిర్ధారణ సేవలు, మాతా శిశు సంరక్షణ, మానసిక ఆరోగ్యం వంటి సేవల ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. హెల్త్ సెంటర్ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పేదల జీవన ప్రమాణాల పెంపునకు సంక్షమ పథకాల అమలు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో పి. అనురాధ, తెలుగుదేశం పార్టీ నాయకులు కోమటి సుధాకర్, మైలవరం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహన రావు (గాంధీ), జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మయ్య, స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు సాధిద్దాం - ఎంపీపీ గద్దల మల్లయ్య



**విస్సన్నపేట,జనవరి 5 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ కి ఇప్పటివరకు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రాలేదని క్లీన్ సంక్రాంతి కార్యక్రమం ద్వారా సమీక్ష కృషితో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు సాధించేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేద్దామన్నారు. గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు పరిపాలన బాగున్నదని ఎనీ టైం సమస్య ఏదైనా పరిష్కారానికి ముందుంటారని ఆయన చెప్పారు. మేజర్ గ్రామపంచాయతీ 30 వేలకు పైగా జనాభా ఉన్న విస్సన్నపేట డెవలప్డ్ గ్రామపంచాయతీగా ఎదిగిందని నగరపాలక దిశలో అడుగులు వేస్తున్న విసన్నపేట పంచాయితీ అధికార వికేంద్రీకరణ జరగనున్నట్లు తెలుస్తుందని సంతోషకరమన్నారు. ఈవో స్థాయిని పిడిఓ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పేరు మార్చడం తోపాటు శానిటేషన్, వాటర్ వింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు కొత్త అధికారులు రావడం పరిపాలన సౌలభ్యం అవుతుందన్నారు. వికసితభారత్ జి రామ్ జి కార్యక్రమం ద్వారా నూట పాతిక రోజులు వేతన ఉపాధి హామీ మాత్రమే ఇస్తున్నారని వాటిని పెంచాలని ఎంపీపీ విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పార్థసారథి, ఎంపీడీవో చిన్న రత్నాలు, గ్రామ కార్యదర్శి హరికృష్ణ కుమార్, జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యులు ఆకుల రాధాకృష్ణ, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్, వార్డ్ మెంబర్ గౌరీ, ఏఎం సి డైరెక్టర్ బాబు, వేమన, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ద్వారా సుధా ప్రాంతాల నుంచి వచ్చే మన కుటుంబ సభ్యులకు మ-రపురాని మరువలేని మధురమైన మహోన్నత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం చేయి చేయి కలుపుదామని మన ఇంటి పరిసరాల నుండి ప్రారంభిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈవో హరికృష్ణ కుమార్ మాట్లాడుతూ అధికార విభజన వలన రియల్ ఎస్టేట్ రంగంలో గ్రామ పంచాయతీకి 10 శాతం భూమితో పాటు వెంచర్ యజమానులు నిబంధనల ప్రకారం 30 అడుగుల రోడ్డు మొక్కలు నాటుట నీటి సౌకర్యం తదితరాలను అందించేందుకు స్పెషల్ అథరిటీ ఉంటుందన్నారు. ప్రత్యేక అధికారి పార్థసారథి మాట్లాడుతూ 125 రోజుల వేతన ఉపాధి హామీ, శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు నిర్మేద సమయంలో చెల్లింపులు ఆలస్యానికి పరిహారం గ్రామసభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక మరియు అన్ని పథకాల అను-సంధానం సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతం చేయుట మెరుగైన హామీలు దృఢమైన నిబద్ధత సమర్థ పాలన అదే కేంద్ర రాష్ట్ర సంయుక్త పరిపాలన వికసిత భరత్ అనే విషయాలను తెలియజేశారు. గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు మాట్లాడుతూ చేయి చేయి కలుపుదాం సమిష్టి విజయాలను సాధిద్దామని ఆమె చెప్పారు.

# నవజాత శిశువులు, చిన్నపిల్లల వైద్యంలో ఆధునిక చికిత్సా విధానాలు

- శిశువులను కాపాడడంలో పిడియాట్రీషియన్లు కీలకపాత్ర
- పిడియాట్రిక్ వైద్య సదస్సులో 400కిపైగా వైద్యులు హాజరు





**విజయవాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** పుట్టిన శిశువు(నవజాత శిశువు)లను కాపాడడంలో వైద్యుల పాత్ర అమోఘమని అను హాస్పటల్స్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ గాజుల రమేష్ అన్నారు. ఆదివారంనాడు ఎనికేపాడులోని అను మైబేబీలో జరిగిన పిడియాట్రిక్ వైద్య సదస్సుకు రాష్ట్రం నలుమూలలు నుండి 400 మందికి పైగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అను మైబేబీ మరియు ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్ సౌజన్యంతో జరిగిన వైద్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గాజుల రమేష్ మాట్లాడుతూ, నవజాత శిశువుల వైద్యంలో ఎన్నో ఆధునిక మార్పులు సంభవించాయని, సకాలంలో నిపుణులైన వైద్యులను సంప్రదించడం ద్వారా శిశు మరణాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు. నేడు వైద్యరంగంలో పెనుమార్పులు సంభవించి ఆధునిక చికిత్సలు అందించడంలో పిడియాట్రీషియన్స్ పాత్ర కీలకంగా మారిందన్నారు. ఈ సందర్భంగా నిపుణులైన వైద్యులచే వర్క్‌షాప్ నిర్వహణ, ప్యానెల్ వైద్యులచే గ్రూపు డిస్కర్షన్స్ నిర్వహించారు. సదస్సులో పెద్దఎత్తున వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అను మైబేబీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీదేవి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్, డైరెక్టర్ కె.రవికుమార్, పిడియాట్రిక్ వైద్య బృందం డాక్టర్ బి.రేవంత్, డాక్టర్ ఎం.ఎన్.శ్వేత, డాక్టర్ గోవిందరాజులు, డాక్టర్ జోత్న్న ముత్యాల, డాక్టర్ పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగన్నగూడెంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జనవరి 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ, దిశ నిర్దేశంతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో రంగన్నగూడెం లోని కమ్యూనిటీ హాలులో జరిగిన సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మనారాయణ తదితరులు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్రతో కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వంలో రెవిన్యూ వ్యవస్థ భ్రష్టు పట్టిందని, నాడు జగన్ పబ్లిసిటీ పిచ్చితో పాసుపుస్తకాలు, సర్వే రాళ్ళపై తన ఫొటోలు వేసుకుని కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేశారని, నేడు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, రెవిన్యూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ క్లినిక్ లు , అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు ఏడాదికి రు.20,000 లు సహాయం అందిస్తున్నామని. సబ్సిడీకి వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు అందిస్తున్నామని, కొత్త పట్టాదారు పాసు పుస్తకంలో లబ్ధిదారుల భూముల వివరములు సులభంగా తెలుసుకోవటానికి క్యుఆర్ కోడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాపులపాడు మండలంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 8,221 మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు, రంగన్నగూడెం గ్రామంలో 553 మంది రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, మండల టి.డి.పి. కార్యనిర్వాహక కార్యదర్శి మొవ్వ వేణుగోపాల్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎస్.వి.ఎస్. రాజేంద్ర, వి.ఆర్.ఓ. ఎస్. సుబ్బయ్య, వి.ఆర్.ఎ. నక్కా అనుకీర్తి, డిజిటల్ అసిస్టెంట్ చిమట ప్రేమ్ కాంత్, రైతు ప్రముఖులు తుమ్మల దశరథ రామయ్య, లావు వీరరాఘవయ్య, కొలుసు గంగరాజు, కసుకుర్తి వెంకట శాస్త్రులు, కొల్లి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో పిల్లల్లో సీవీఐ నేత్ర సమస్యలపై అవగాహన





**విజయవాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** ప్రపంచ వ్యాప్తంగా పిల్లలలో దృష్టి సమస్యలకు ప్రధాన కారణమైన వాటిలో ఒకటైన కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) గురించి తల్లితండ్రులకు అవగాహన కలిగించు కార్యక్రమం ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్వీపీఈఐ) సీవీఐ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్వీపీఈఐ విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లోని రిహాబిలిటేషన్ థెరపిస్ట్ సైనీ జాన్ మాట్లాడుతూ కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) అనే కంటి వ్యాధి సాధారణ నేత్ర వ్యాధుల మాదిరి కాకుండా, మెదడులోని దృశ్య సంబంధిత స్థానాలను దెబ్బతీయటం ద్వారా సంభవిస్తుందన్నారు. ఈ వ్యాధి సోకితే పిల్లలు కళ్ళు ఆరోగ్యంగాను మరియు సాధారణంగానే ఉన్నట్లు కనిపించినప్పటికీ , వారి దైనందిక జీవితంలో దృష్టిని సరిగా చూడలేకపోవటం, అర్థం చేసుకోవటంలో ఇబ్బంది పడటం వంటి సమస్యలు ఎదురవుతాయన్నారు. పుట్టుకకు ముందు, జనన సమయంలో లేదా అటుతర్వాత మెదడు గాయం కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) సమస్యకు కారణం కావచ్చును అన్నారు. అలాగే మెదడుకు ఆక్సిజన్/రక్తం సరఫరా లేకపోవటం, మెదడులో ఏదైనా ద్రవం పేరుకు పోవడం, తలకు తగిలిన గాయం వలన, అకాల జననం వలన కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) సంభవించ వచ్చును అన్నారు. ఇవేవి పైకి కనిపించవు కనుక తల్లితండ్రులు పిల్లల పట్ల ఈ విషయంలో శ్రద్ధ వహించి వారి దృశ్య విషయంలోని (చూసే విధానం) లోపాలను పసిగట్టటం ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చును అని చెప్పారు. ఒక పరీక్ష చేసేసి ఈ కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ (సీవీఐ) వ్యాధిని గుర్తించుట సాధ్యపడదని, దీనిని గుర్తించాలంటే కొంత సమయం పడుతుంది. శిక్షణ పొందిన పీడియాట్రిక్ నేత్ర వైద్యులు, న్యూరాలజిస్ట్ లేదా సీవీఐ శిక్షణ పొందిన నిపుణులు మాత్రమే ఈ వ్యాధిని నిర్ధారించగలరన్నారు. ముందస్తు గుర్తింపు మరియు సకాలంలో అందించే చికిత్స మెరుగైన ఫలితాలను అందిస్తాయని, సీవీఐ రిసోర్స్ సెంటర్లు పిల్లల సీవీఐ పరిధి మరియు దృశ్య విధానం గుర్తించి స్పీచ్ & లాంగ్వేజ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ మద్దతును మరియు బిహేవియరల్ థెరపీ వంటి సేవలను అందిస్తాయన్నారు. ఈ సెంటర్లు కుటుంబాలు, విద్యావేత్తలు మరియు సంరక్షకులకు ఇంట్లో, పాఠశాలలో మరియు సమాజంలో పిల్లలకు మద్దతు ఇవ్వడానికి ఆచరణాత్మకమైన మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్వీపీఈఐ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు ఒడిశా రాష్ట్రాలలో పటిష్టమైన నెట్ వర్క్ కలిగి ఉందన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాల (ఎల్వీపీఈఐ) నెట్‌వర్క్‌లోని సీవీఐ రిసోర్స్ సెంటర్ల శిక్షణ పొందిన సిబ్బంది చికిత్సలు మరియు సంరక్షణను అందిస్తారన్నారు. సీవీఐ ఉన్న పిల్లలు దష్టి లోపాలను అధిగమించి పూర్తి స్థాయికి చేరుకునే లక్ష్యంతో తమ రిసోర్స్ సెంటర్లు సహాయపడతాయన్నారు. సీవీఐ ఉన్న పిల్లలు చదవలేక పోవటాన్ని లేక అభ్యసించుటలో ఇబ్బందులను వారి అశ్రద్ధగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు, వారిలోని దృశ్య లోపాలను ముందుగా గుర్తించినట్లయితే వారు చదవటం, అభ్యసించటం, సంభాషించుటంలో తగిన సామర్థ్యత పెంపొందించు అవకాశం ఉంటుంది అన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 0866–6712024 నెంబర్ లో సంప్రదించాల్సిందిగా కోరారు.

# ఎడిటోరియల్

## ఏనుగు మింగిన వెలక్కాయ.

## బంగ్లాలా..అమెరికా చేతిలో పడితే అంతే!

బంగ్లాదేశ్ లో 2024లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించింది షేక్ హసీనా సారథ్యంలోని బంగ్లాదేశ్ అవామీ లీగ్ పార్టీ. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మరో ఐదేళ్లు తిరుగులేదు అనుకున్నారు అందరూ. కానీ, 8 నెలల్లోనే పతనం అయిపోయింది. షేక్ హసీనా ఏకంగా బంగ్లాదేశ్ నుంచి పారిపోవాల్సి వచ్చింది. దీనికి కారణం.. అమెరికా. 25 ఏళ్లకు పైగా సుదీర్ఘ పోరాటం అనంతరం పాకిస్థాన్ కు ప్రధానమంత్రి అయ్యారు దిగ్గజ క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్. కానీ, ఉక్రెయిన్ పై యుద్ధానికి దిగిన రష్యాలో పర్యటించడంతో పదవిని కోల్పోయి జైలు పాలయ్యారు. అసలు ఎప్పుడు బయటకు వస్తారో? బతికి ఉన్నారో లేరో తెలియని పరిస్థితి. కారణం.. అమెరికా. చాశ్రీంశీ =ముఃు – జాతీయ రాజకీయాలపై జగన్ ఫోకస్.. మమతా బెనర్జీకి ట్వీట్ తో మొదలు! పై రెండు ఉదాహరణలు మన భారత ఉప ఖండంలోని దేశాల విషయంలో జరిగినవి కావడం గమనార్హం. అమెరికా చేయి పెడితే ఎంతటి దేశమైనా.. ఎంతటి గొప్ప నాయకుడు అయినా పతనం కావాల్సిందే. ఇప్పుడు వెనెజులా అధ్యక్షుడు నికొలస్ మదురోకు ఎదురైన పరిస్థితే గతంలో చాలామంది దేశాధినేతలకు, దేశాలకు ఎదురైంది. మొదట దేశాన్ని ఆక్రమించడం దశాబ్దాల పాటు వాడుకుని వదిలేయడం అమెరికాకు మొదటినుంచి ఉన్న అలవాటు. ఇరాక్ ను పీల్చి పిప్పి చేసి.. సద్దాం హుస్సేన్ పాలనలో కలో గంజో తాగుతూ బతుకిన ఇరాక్ ఇప్పుడు ఓ నిర్భాగ్యురాలిగా మిగిలిపోయింది. తమ మాట వినని సద్దాంను దింపేందుకు ఇరాక్ లో సామూహిక జీవాయుధాలు ఉన్నాయంటూ అమెరికా దాడికి దిగింది. ఆయనను పదవి నుంచి దింపేసింది. చివరకు తీవ్రమైన అభియోగాలు మోపి కోర్టు మరణశిక్ష విధించేలా చేసింది. ఇదంతా 2003 నుంచి జరిగింది. 2006 చివరల్లో సద్దాంను ఉరితీశారు. అప్పటినుంచి ఇరాక్ బతుకు చిందరవందర అయింది. ఇప్పటికీ తిరుగుబాటుదారులు, మత వర్గాలు, ప్రాంతీయంగా ఆధిపత్య పోరాటాలు, ఐసిస్ ఉగ్రవాదంతో ఇరాక్ కుదేలవుతోంది. అఫ్ఘాన్ ను 20 ఏళ్లు వాడుకుని... 2001 సెప్టెంబరు 11న తమ దేశంపై జరిగిన వైమానిక దాడులకు అఫ్ఘానిస్థాన్ లో తలదాచుకున్న ఆల్ ఖైదా చీఫ్ బిన్ లాడెన్ కారణం అంటూ ఆ దేశంపై దాడులకు దిగింది అమెరికా. నాటో దళాల సాయంతో అఫ్ఘాన్ ను జల్లెడ పట్టింది. 2001లోనే అఫ్ఘాన్ రాజధాని కాబూల్ లోకి ప్రవేశించిన అమెరికా బలగాలు అప్పటి తాలిబన్లను వెళ్లగొట్టాయి. హమీద్ కర్జాయ్ ను అధ్యక్షుడిని చేశాయి. కానీ, అవినీతి, బంధుప్రీతి కారణంగా ఇదో విఫల ప్రయోగంగా మారింది. ఫలితంగా తాలిబన్లు మళ్లీ పట్టు సాధించారు. 2021లో ఇలా అమెరికా బలగాలు వెళ్లిపోగానే అలా తాలిబన్లు అఫ్ఘాన్ ను తమ చేతుల్లోకి తీసుకున్నారు. బంగ్లాను బలి చేసి.. బంగాళాఖాతాలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకునేందుకు బంగ్లాదేశ్ కు చెందిన సెయింట్ మార్టిన్స్ ద్వీపాన్ని అమెరికా వాడుకుంటామని ప్రతిపాదించింది. కానీ, షేక్ హసీనా సర్కారు ఒప్పుకోలేదు. దీంతో ఆమెను పదవి నుంచి దిగిపోయేలా కుట్ర చేశారనే ఆరోపణలున్నాయి. ఆ తర్వాత నిరుడు సెప్టెంబరులో చిట్టగాంగ్ పోర్టు డెవలప్ మెంట్ కు అమెరికా–బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం మధ్య చర్చలు జరిగాయి. ఇక హసీనా వెళ్లిపోయాక బంగ్లాదేశ్ లో పరిస్థితులు ఎలా ఉన్నాయో అందరూ చూస్తూనే ఉన్నారు. ఇదీ.. అమెరికా చేయి పెడితే జరిగే అనర్థం. వెనెజులాను ఏం చేస్తారో? మదురోను దించేశాక... వెనెజులాను తామే పాలిస్తామంటూ ట్రంప్ తొలుత ప్రకటించారు. తర్వాత మాట మార్చారు. ప్రపంచంలోనే చమురు అత్యధిక నిల్వలున్న ఈ దేశాన్ని అంత తొందరగా వదలరు అనేది మాత్రం నిజం. వెనెజులా పాలకులు అంటే మొదటినుంచి అమెరికాకు కళ్లమంటే. ట్రంప్ నకు ఇది ఇంకా ఎక్కువే అనుకోవచ్చు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**పోదూరు జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యవంతులుగా జీవించడం సాధ్యమవుతుందని వద్దిపర్రు గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. వద్దిపర్రు–వల్లూరు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న చెత్తను జే సి బితో సోమవారం శుభ్రం చేయించారు. సమీప కుటుంబీకులకు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ అపరిశుభ్ర వాతావరణమే అనారోగ్యాలకు కారణమౌతుందని అందుకే ప్రతీ ఒక్కరూ తమ గృహాలలోని వ్యర్థాలను తడి పొడి చెత్తలు వేరు చేసి గ్రామ పారిశుధ్య రిక్ష నందు వేయవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో యం. పి. టీ. సి విప్పర్తి శారద, టి. డీ. పి మండల కార్యదర్శి శీలం వాసు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద రామాలయంలో వైభవంగా తెప్పోత్సవం



**జగ్గయ్యపేట జనవరి 5 (వార్తప్రభ)**పట్టణంలోని పెద్ద రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి శ్రీ స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ప్రైవేట్ ఇంప్రూవ్మెంట్ కమిటీ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్త బృందం దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్యాంక్ కలో స్వామివారి తెప్పోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చక స్వాములు విశేష పూజలు నిర్వహిస్తూ నీటిలో స్వామి వారి విహరింప చేశారు. ఈ కార్యక్రమం లో పేరూరి కోటేశ్వరరావు, దేవర శెట్టి రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ దేవరశెట్టి నాగ ప్రసాద్, పేరూరి నరసింహారావు, స్వామి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న సహకారమే .... పెద్ద ఆశయాలను నెరవేర్చవచ్చు!

● కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్








**గుంటూరు టౌన్ జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు అందించేది చిన్న సహకారమే అయిన....ఆ సమయంలో ఆ సహకారం... వారి పెద్దపెద్ద ఆశయాలను నెరవేర్చుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామ శివారు కౌండిన్యపురంలోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ,20వ స్కాలర్ షిప్ ల ప్రధానోత్సవ కార్యక్రమానికి డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ.వి. నారాయణ అధ్యక్షత వహించారు .డాక్టర్ చంద్రశేఖర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ రిటైర్ అయ్యాక విశ్రాంతి తీసుకోకుండా డాక్టర్ నారాయణ ,కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమీలను ఏర్పాటు చేసి తెలుగురాష్ట్రలలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం ఎంతో అభినందనీయమన్నారు. నేటి విద్యార్థులే... రేపటి భారత దేశ నిర్మాతలని ,అలాంటి యువతీ యువకులకు క్రమశిక్షణ, విద్య అవసరాన్ని తెలియజేసే ఒక బృహత్తర కార్యక్రమంలో భాగస్వామిని కావడం నాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. ఎందరో దాతలు తాము కష్టపడి సంపాదించిన ధనంలో ...కొంత భాగాన్ని ఈ సంస్థలకు ఇచ్చి ప్రతిభగల పేద విద్యార్థులను ప్రోత్సహించడం వారిలోని దేశభక్తికి నిదర్శనం అన్నారు .ప్రజలు క్రమశిక్షణ పరులు, మంచి విజ్ఞానవంతులు అయితేనే దేశం కూడా బాగా అభివృద్ధి చెందుతుందన్నారు .కుల మత, ప్రాంతాలకు అతీతంగా పేద ప్రజలందరికీ ....ఆర్థికంగా మెరుగ్గా ఉన్న ప్రతి వారు సహకరించినప్పుడే సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తొలగిపోతాయన్నారు. సభలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన మన సమాజంలో ఇంకా అనేక అసమానతలు తొలిగిపోకపోవడం ఎంతో దురదృష్టకరమన్నారు. వి ద్యలో అత్యంత ప్రతిభ కనపరుస్తున్న పేద విద్యార్థులను, రెండు తెలుగు రాష్ట్రాల్లో గుర్తించి ,ఎంపిక చేసి వారికి ఆర్థిక సహకారం అందించడం, అలానే నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షలకు అత్యల్ప ఫీజులతో అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం ద్వారా సమాజంలోని ఆ సమానతను తొలగించేందుకు కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమీ కృషి చేయడం ఎంతో ప్రశంసనీయమన్నారు. తెలుగు రాష్ట్రాల యువతీ యువకులు ఈ సంస్థలు కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభలో పాల్గొన్న మాజీ మంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మనారాయణ మాట్లాడుతూ తాను టీజేపీఎస్ కళాశాలలో ఈ.వి నారాయణ శిష్యుడనని ఆనాటి నుండి నేటి వరకు ఆయన దృష్టి అంతా విద్య పైనే కేంద్రీకరించడం తనకెంతో ఆనందదాయకమన్నారు. ఆయనలోని క్రమశిక్షణ ,దీక్ష పట్టుదలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ ఈ.వి నారాయణ మాట్లాడుతూ తాను ఒక లక్ష్యంతో2005లో ప్రారంభించిన కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ లో అనేకమంది విరాళాల ద్వారా నేడుమూలధనం మొత్తం 2.3 కోట్లకు చేరిందన్నారు. ఈ భూమి ఉన్నంతవరకు ఆ మూల నిధిపై వచ్చే వడ్డీని మాత్రమే కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించడం ,కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ద్వారా ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు .ఎన్ని తరాలైనా ఆ మూలధనాన్ని ఎవరు ముట్టుకునే అవకాశం లేని విధంగా బైలాను రూపొందించామన్నారు. తాము అనుకున్న లక్ష్యాన్ని చేరాలనే దృఢ సంకల్పం గల రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు తమ సేవల్ని వినియోగించుకోవచ్చు అన్నారు . విరాళ దాతలు,ట్రస్ట్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు,విద్యార్థులు , సిబ్బంది ఎవరైనా ...క్రమశిక్షణ విషయంలో రాజీ పడ బోమన్నారు. కుటుంబాలైన, రాష్ట్రమైన, దేశమైన వ్యక్తిగత క్రమశిక్షణ అభివృద్ధికి మొట్టమొదటి మెట్టు అని, అందుకే క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మహిళలకు అత్యంత భద్రత గల ఉచిత నివాస వసతి కల్పిస్తున్నామన్నారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ద్వారా అతి తక్కువ కాలంలో మొదటి బ్యాచ్ లోనే 12 మందికి గ్రూప్ 2 శిక్షణ ఇవ్వగ అందులో ఆరుగురు ప్రిలిమినరీ పరీక్షకి ఎంపిక కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి బ్యాచ్ లో తక్కువ మందే ఉన్నారని అందులో ఒకరిద్దరు ఉద్యోగాలు సాధించటం మాకెంతో ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో తమ ప్రయత్నాలు పూర్తి సఫలీకృతం అవుతాయని, వేలాదిమంది తమ సంస్థల ద్వారా ఉద్యోగార్థులు అవుతారన్నారు. సభలో కేంద్రమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అత్యంత ప్రతిభ చూపిన కొంతమందికి ఉపకార వేతన చెక్కులను, ప్రశంసా పత్రాలను అందజేశారు .సభలో పొన్నూరు శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్ , అత్తిలి సుధాకర్ రావు ,అద్దంకి శ్రీధర్ బాబు,వి లక్ష్మణ రెడ్డి ,వై. సత్యనారాయణ ,బి. గోవర్ధన్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వాకా రాంగోపాల్ గౌడ్, వడ్డేం గుంట సుబ్బారావు ,బెల్లంకొండ సదాశివ గౌడ్ ,పామర్తి సాంబశివరావు ,బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, జల్లెద శ్రీనివాస్ గౌడ్ ,డాక్టర్ తాతా సాంబశివరావు ,డాక్టర్ ఎస్. రామకృష్ణ , డాక్టర్ . ఎస్. జయదేవ్ , డాక్టర్ టీ సేవ కుమార్ ,సుబ్బరామయ్య, సంస్థల సభ్యులు ,వారి కుటుంబ సభ్యులు ,అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించటం భారం కాదు, అది వ్యక్తిగత బాధ్యత..

● హెల్మెట్ ధరించని వాహనదారులపై అవగాహన కార్యక్రమం..
● సంయుక్త రవాణా కమిషనర్ ఎ. మోహన్



**విజయవాడ పశ్చిమ జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెల్మెట్ ధరించటం భారం కాదని, అది వ్యక్తిగత బాధ్యతగా గుర్తెరగాలని, ప్రమాదాల తీవ్రతను తగ్గించి ప్రాణాలు కాపాడే ఒక ఆయుధంల పనిచేస్తాదని సంయుక్త రవాణా కమిషనర్ ఎ. మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గరలో ఆదివారం నాడు హెల్మెట్ ధరించని వాహనదారులపై ప్రత్యేక తనిఖీలు,హితవు చెప్పారు, ఈ సందర్భంగా సంయుక్త రవాణా కమిషనర్ ఎ. మోహన్ మాట్లాడుతూ ఈ నెల 1వ తారీఖు నుండి 31వ తారీఖు వరకు రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వాహనదారులకు, డ్రైవర్లకు విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా వాహనదారుల భద్రత కోసం రవాణాశాఖ అధికారులు హెల్మెట్ ధారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించామని, హెల్మెట్ ధరించని వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు చెప్పటం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే



వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాలకు గురైన వారిలో సంవత్సరానికి వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని ఆయన అన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, తద్వారా ప్రమాదాల కొని తెచ్చుకుని వ్యక్తిగతంగా కుటుంబపరంగా ఇబ్బందులు పడటం చేయొద్దన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వాహనదారులతోపాటు కుటుంబ సభ్యుల జీవితాలను సైతం అస్తవ్యస్తంగా మారుస్తుందన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలకు ఒక రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ప్రమాద సమయంలో మన ప్రాణాలకు అస్త్రంలా ఉపయోగపడుతుందన్నారు. నిర్లక్ష్యంగా ఎవరు వాహనాలు నడిపిన కూడా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. హెల్మెట్ ధరించడం వలన ప్రమాద తీవ్రత ను తగ్గించి ప్రాణాలను నిలబెట్టుకోవచ్చన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తనను నమ్ముకున్న వారికి జీవితాంతం తోడుగా ఉండి వారి భవిష్యత్తు జీవితం ఉన్నత స్థాయిలో చూడాలనుకుంటే హెల్మెట్ ధారణ తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు రోడ్ల పైకి ప్రవేశం లేదని చెప్పారు. హెల్మెట్ ధరించని వాహన చోదకులపై కేసులు నమోదు చెయ్యడం లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.

# శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో వైభవంగా పుష్పయాగం

### భక్తులతో పోటెత్తిన ఆలయ ప్రాంగణం...ఓం శక్తి.. పరాశక్తి ఘోషతో మార్మోగిన శక్తిపీఠం

**విజయవాడ పశ్చిమ జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి తూర్పు ముఖంగా ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం సోమవారం ఉదయం ఎంతో వైభవంగా పుష్ప యాగం నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కరుమారి (దాసు) స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలతో ఆలయం భక్తులతో పోటెత్తింది. ఆలయ ప్రాంగణంలో ఓం శక్తి.. పరా శక్తి ఘోషతో మార్మోగింది. ఈరోజు పుష్య మాసం పుష్యమి నక్షత్రం శ్రీదేవి కరుమారి అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ దేవి కరుమారి అమ్మన్ వారి శక్తి పీఠం లో 2000 కిలోలు పూలతో పుష్పయాగం నిర్వహించారు. అనంతరం 50 జంటలతో ఆలయ ప్రాంగణంలో సామూహిక హెూమం నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలవాది ప్రకాష్ దంపతులు, కొరగంజి హేమంత్ కుమార్ దంపతులు, కోడూరు సుందరి,ఆమె భక్త బృందాలు, మధుసూదన్ రావు, దంపతులు తదితరులు పాల్గొన్నారు.









# జూదాలకు దూరంగా ఉండాలని కలిదిండి ఎస్ఐ అవగాహన సదస్సు.



**కలిదిండి జనవరి 5 (వార్తా ప్రభ)** సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడిపందాలు, గుండాట వంటి జూదాలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కలిదిండి ఎస్ఐ కొండంగి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, జూదాలు ఆడినా, నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ ప్రజలు శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. పోలీసుల సహకారంతో సామాజిక బాధ్యతను పాటిస్తూ సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## పశ్చిమ టీ ఎన్ టీ యూ సీ అధ్యక్షులుగా మక్కెన భాస్కర కుమార్ నియామకం



**విజయవాడ పశ్చిమ జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టీ ఎన్ టీ యూ సీ అధ్యక్షులు గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కమిటీ తొలుత సంప్రదాయం వైపు అడుగులు వేస్తున్నారు. తెదేపా పెద్దల దీవెనలు అందుకొంటున్నారు. తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ సీనియర్ నాయకులు నూరు బాషా , దూదేకుల సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ని వారి స్వగృహంలో కలిసి శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ టీ ఎన్ టీ యూ సీ అధ్యక్షులు మక్కెన భాస్కర్ కుమార్ ప్రధాన కార్యదర్శి చిల్లా వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆళ్ల మోహన్ రావు, ఎర్రంశెట్టి పద్మ ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ కొప్పుల రాజ్ కుమార్, లింగపల్లి సీతారామయ్య, కుశీచెం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాగా పెద్దల మార్గదర్శకంలో పార్టీని బలోపేతం చేసేందుకు తాము పాటు పడతామని, తెదేపా అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోమని నూతన కమిటీ ఈ సందర్భంగా పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన మారిషష్ దేశఅధ్యక్షులు ధర్మంబీర్







**విజయవాడ పశ్చిమ జనవరి 5.(వార్తా ప్రభ ప్రతినిధి)** అమ్మవారి ఆలయానికి సోమవారం ఉదయం మార్షష్ అధ్యక్షులు ధర్మంబీర్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయానికి విచ్చేసిన సందర్భంలో వీరినిఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్, జిల్లా కలెక్టర్ లక్ష్మ శా, నగరపోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు మారిషష్ దేశఅధ్యక్షులను ఘనంగా స్వాగతించారు. విదేశీ అతిధిని ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణ కుంభస్వాగతంతో అమ్మవారి ఆలయంలోకి తోడ్కొని వెళ్లారు. మారిషష్ దేశఅధ్యక్షులు ధర్మంబీర్ గొఖోల్ దంపతులకు శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం దేవస్థానం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్ ధర్మంబీర్ గొఖోల్ దంపతులకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదములు అందజేశారు.

## పవిత్ర కృష్ణవేణి చెంత జరిగే ఆవకాయ వేడుకలకు రంగం సిద్ధం

**వేడుకల స్థలాన్ని పరిశీలించిన అధికార యంత్రాంగం**



**విజయవాడ పశ్చిమ జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా ఉత్సవాలు ,విజయ వాడ ఉత్సవ్, ఆ తరువాత తుమ్మల పల్లి క్షత్రయ్య కళాక్షత్రంలో ఎంతో వైభవంగా జరిగిన జాతీయ సాంస్కృతిక సకల కళా వేడుకలు బెజవాడ కనకదుర్గమ్మ చెంత,కృష్ణవేణి తరంగాల మధ్యన జరిగిన వేడుకలు మరువక ముందే మళ్ళీ అలాంటి అనుభూతులు పంచడానికి ఆవకాయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించ దానికి అధికార యంత్రాంగం ముందడుగు వేస్తోంది దానిలో భాగంగా సోమవారం పశ్చిమ నియోజగవర్గం వర్గం పరిధిలోని పున్నమి ఘాట్ లో ఈ నెల 8,9,10 తేదీల్లో ఆవకాయ అమరావతి ఉత్సవాలు జరుగిన్నునవి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఈ వేడుకలు ప్రారంభించ నున్నారు. దానిలో భాగంగా సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మశ ,ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు , వెస్ట్ జోన్ ఏ సి పీ దుర్గారావు, విజయవాడ సబ్ కలెక్టర్ కె చైతన్య ,విజవయవాడ పశ్చిమ తహశీల్దార్ దాసరి రిబ్కా రాణి పోలీస్ సిబ్బంధి ఈవెంట్ ఆర్గనైజర్ లు అందరు సభా వేదిక ప్రాంగణాన్ని పరిశిలించారు...

## రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



**ఇబ్రహీంపట్నం,జనవరి 05 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామానికి చెందిన షేక్ నాగుల్ షరీఫ్, మచిలీపట్నానికి చెందిన ముష్కిరా గత కొద్ది కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లికి ఇరువైపుల పెద్దలు ఒప్పుకోకపోవడంతో ఇస్లాం సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులను తమకు రక్షణ కల్పించాలని ఆశ్రయించారు. ఇద్దరం మేజర్లమని ప్రేమించుకుని ఇరువురి ఇష్ట ప్రకారం పెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకుండా పెళ్లి చేసుకున్నామని వారి నుంచి తమకు రక్షణ కనిపించాలని ఆదివారం ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రంగుల మహోత్సవం సేవలో మాజీ మంత్రి నెట్టెం రఘు రామ్..





**పెనుగంచిప్రోలు, జనవరి 5( వార్త ప్రభ)** యన్.టి.ఆర్ జిల్లా పెనుగంచిప్రోలు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గోపయ్య సమేత లక్ష్మ తిరుపతమ్మ అమ్మ వారు, దేవతా పరివారులతో నిర్వహిస్తున్న రంగుల మహోత్సవం సోమవారం భక్తజన సందోహంతో అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ అమ్మవారి రంగుల మహోత్సవ కార్యక్రమం సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించేలా నృత్య విన్యాసాలు, మేళతాళాల నడుమ, నీరు వారబోసే శాస్త్రోక్త విధానాలతో కన్నుల పండుగగా జరుగుతున్న పవిత్రోత్సవంలో మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం అమ్మవారి దేవతా మూర్తిని స్వయంగా తలపై ధరించి భక్తులతో కలిసి ఊరేగింపుగా ప్రదక్షణ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిభక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావోద్వేగాల మధ్య సాగుతున్న ఈ ఊరేగింపు కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా ఉండాలని నెట్టెం రఘురాం అమ్మ వారిని ప్రార్థించారు. ఈ మహోత్సవానికి ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో మహేశ్వర్ రెడ్డి, పెనుగంచిప్రోలు ఆలయ మాజీ చైర్మన్ నూతలపాటి కేశవ, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ మాజీ ఎంపిపి వెగినేటి గోపాలకృష్ణమూర్తి దివెల్ల వంశీ కృష్ణ,కోట ఝాన్సన్, ఖంబం చిరంజీవి, కాట్రగడ్డ మధు, , నలమోలు శివరామ ప్రసాద్, నూతలపాటి వెంకటేష్, కొతపల్లి సతీష్ పాటు ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేస్తూ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. అలాగే ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి రంగుల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. సంప్రదాయం, భక్తి, సంస్కృతి సమ్మేళనంగా కొనసాగుతున్న ఈ వేడుకలు పెనుగంచిప్రోలు పట్టణంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి...

## డ్రైనేజీ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం



**ఇబ్రహీంపట్నం,జనవరి 05(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రసాద్ నగర్ కు వెళ్లే దారి,కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22, 23, 24 వార్డులోకి వెళ్లే ప్రధాన రహదారి ఆర్టీసీ డిపో వద్ద దీర్ఘకాలంగా డ్రైనేజీ సమస్య ఏర్పడింది. పలుమార్లు తాత్కాలిక చర్యలు చేపట్టినప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కావట్లేదు. స్థానికుల నాయకుల ద్వారా సమస్య తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య సోమవారం నాడు డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. మురుగునీరు రోడ్డు మీద ప్రవహిస్తుందని, ఎన్ని చర్యలు చేసిన శాశ్వత పరిష్కారం మాత్రం లభించడం లేదని వారు జంపాలకు వివరించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ తో కలిసి శాశ్వతంగా పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వల్లూరు దాసు (డాక్టర్), స్థానికులు పాల్గొన్నారు.

## ముదినేపల్లి మండల అభివృద్ధే లక్ష్యం

.ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ.





**ముదినేపల్లి జనవరి 5 (వార్తా ప్రభ)** ముదినేపల్లి,అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ముదినేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన సంకల్పమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ స్పష్టం చేశారు. ముదినేపల్లి మండలం గురజ ఎస్సీ కాలనీలో గత 70 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులకు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను గ్రామ ప్రజలు ఎంపీపీ దృష్టికి తీసుకురాగా,వెంటనే స్పందించి గతంలోనే మండల పరిషత్ నిధుల నుంచి రూ.10 లక్షలను సీసీ రోడ్ల నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పంచాయతీ నిధుల నుంచి మరో రూ.2 లక్షలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామ సర్పంచ్ మంచాల సరస్వతి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎస్సీ కాలనీలో కనీసం నడవడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నా,గతంలో ఎవరూ పట్టించుకోని పరిస్థితి ఉందని అన్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ సభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పనులు ప్రారంభించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. తమ కాలనీలో రోడ్లు బాగుపడుతున్నాయన్న ఆనందంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా మండలంలోని అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నదే తన విధానమని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల సరస్వతి, ఎంపీటీసీ సభ్యురాలు,వైస్ ఎంపీపీ 2 రాచురి రాధ,మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్ష, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ హారిక, మోట్రు ఏసుబాబు, రాచురి కుమార్,మంచాల గంగయ్య,పుట్టి సుబ్బారావు, వర్క్ ఇన్స్పెక్టర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శిఖరం.. సనాతన ధర్మం

- హిందూ సమాజం సంఘటితం కావాలి
- వివేకానంద ట్రస్ట్ వ్యవస్థాపకుడు వివేకానంద స్వామీజీ






**ఇబ్రహీంపట్నం, జనవరి 05 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆధ్యాత్మిక శిఖరం, అత్యంత ప్రాచీనం సనాతన ధర్మమని విజయవాడ వివేకానంద ట్రస్ట్ వ్యవస్థాపకుడు వివేకానంద స్వామీజీ అన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఏ కాలనీ క్రీడా మైదానంలో ఆదివారం రాత్రి హిందూ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజం సంఘటితంగా మెలుగుతూ దేశభక్తి, పితృభక్తి, క్రమశిక్షణ హిందూ సాంప్రదాయం ప్రకారం జీవించే విధంగా ఉండాలని చెప్పారు. భారత దేశంలో జన్మించిన వారు ఆధ్యాత్మికంగా జీవించవచ్చన్నారు. ఓంకారంలో ఆధ్యాత్మిక సంపద ఉంటుంది. సనాతన ధర్మం కుల వ్యవస్థను ప్రోత్సహించదన్నారు. దేశానికి ఆత్మ.. హిందూ ధర్మమన్నారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్య పరిచి మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) 1925లో ప్రారంభించినట్లు తెలిపారు. అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమన్నారు. తొలుత కొండపల్లి రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి ఏ కాలనీ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి బి.ఎల్.ఎన్.పవన్, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ), చెరుకుమల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ఉప- కోశాధికారి గా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని)



జగ్గయ్యపేట **జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణంకు చెందిన చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ఉప- కోశాధికారి గా నియమిస్తూ ఐ.వి.ఎఫ్ - న్యూఢిల్లీ నేషనల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహనరావు నియామక పత్రాన్ని అందజేశారు. చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) వృత్తి రిత్యా సాఫ్టువేర్ ఇంజనీర్ గా చేస్తూ రాష్ట్రం లో అన్ని జిల్లాల ఆర్యవైశ్యులతో సత్సంబంధాలు ఉండటంతో పాటు, ఆర్యవైశ్యులకు ఎన్నో సేవలు అందించారు. వీరు గతంలో వివిధ ఆర్యవైశ్య సంఘాలలో పలు పదవులు అధిరోహించి ఆర్యవైశ్యుల ఐక్యత బలోపేతం కు తన వంతు కృషి చేశారు. వీరు సేవలను గుర్తించి చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ఉప- కోశాధికారి గా నియమించారు.. ఈ సందర్భంగా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినందుకు ఐ.వి.ఎఫ్ - న్యూఢిల్లీ నేషనల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహనరావు మరియు ఐవిఎఫ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఇంకా ఆర్యవైశ్యులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) ని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) , ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షమ సంఘం అధ్యక్షులు చిట్టీ రవికుమార్ గుప్త ,ఎన్టీ ఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం పిఎస్టీలు మరియు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశార. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ఉప- కోశాధికారి గా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని)ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంకు చెందిన చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) గారిని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ఉప- కోశాధికారి గా నియమిస్తూ ఐ.వి.ఎఫ్ - న్యూఢిల్లీ నేషనల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు గారు, ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహనరావు గారునియామక పత్రాన్ని అందజేశారు. చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) వృత్తి రిత్యా సాఫ్టువేర్ ఇంజనీర్ గా చేస్తూ రాష్ట్రం లో అన్ని జిల్లాల ఆర్యవైశ్యులతో సత్సంబంధాలు ఉండటంతో పాటు, ఆర్యవైశ్యులకు ఎన్నో సేవలు అందించారు..వీరు గతంలో వివిధ ఆర్యవైశ్య సంఘాలలో పలు పదవులు అధిరోహించి ఆర్యవైశ్యుల ఐక్యత బలోపేతం కు తన వంతు కృషి చేశారు..వీరు సేవలను గుర్తించి చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) గారిని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ఉప- కోశాధికారి గా నియమించారు.. ఈ సందర్భంగా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినందుకు ఐ.వి.ఎఫ్ - న్యూఢిల్లీ నేషనల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు గారు, ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహనరావు గారు మరియు ఐవిఎఫ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు..ఇంకా ఆర్యవైశ్యులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు..ఈ సందర్భంగా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) ని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) గారు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షమ సంఘం అధ్యక్షులు చిట్టీ రవికుమార్ గుప్త గారు,ఎన్టీ ఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం పిఎస్టీలు మరియు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు



**మచిలీపట్నం జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ లో ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు మచిలీపట్నంలోని డాక్టర్ల కుటుంబాలన్నీ కలిసి సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత పాల్గొన్నారు. దీనిలో భాగంగా మొదట భోగి మంటలు వేసి సంబరాలు ప్రారంబించారు. వేద పండితుల ఆశీర్వచనంలతో పిల్లలకు భోగి పళ్ళ పోసి హారతులు ఇచ్చారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో మైల ధ్రువీక కూచిపూడి నాట్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. సినిమా పాటలకు బాలబాలికలు నృత్య ప్రదర్శన, బాల బాలికలచే పాటలకచేరి, సంగీత వాద్య ప్రదర్శన మొదలైన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నంలోని ప్రముఖ వైద్యులు వారి కుటుంబాలు, పిల్లలు ,మనవళ్లు, మనవరాలు అందరూ ఆనందంగా పాల్గొన్నారు.

## లో-వోల్టేజ్ సమస్యకు చెకొ రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్



**గన్నవరం : జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రవ్యాప్తంగా లో-వోల్టేజీ సమస్యను రూపుమాపి, రైతులకు పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. సోమవారం గన్నవరం విమానాశ్రయ పరిధిలో ఏపీ ట్రాన్స్‌కో నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, సి పి డి సి ఎల్ సి ఎం డి పుల్లారెడ్డి, ఏపీ ట్రాన్స్కో జే ఎం డి సూర్య సాయి ప్రవీణ్ కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ నవీన్ లు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేపదే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని, కానీ తమ ప్రభుత్వం చరిత్రలో తొలిసారిగా ఃట్రూ అప్ః చార్జీలకు బదులుగా ఃట్రూ డౌన్ః ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గించిందని మంత్రి గుర్తుచేశారు. భవిష్యత్తులో చార్జీలు పెంచే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇళ్లపై సోలార్ ఏర్పాటుకు రూ. 78 వేల వరకు రాయితీ ఇస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు అదనపు రాయితీతో సోలార్ విద్యుత్తును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ పంపిణీ నష్టాలను 18 శాతం నుండి 11 శాతానికి తగ్గించామని, దీనిని మరింత తగ్గించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కొత్తగా 75 వేల బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ.. విమానాశ్రయ అవసరాలతో పాటు గన్నవరం, విజయవాడ గ్రామీణ, కంకిపాడు మండలాల పరిధిలోని సుమారు 88 వేల సర్వీసులకు ఈ కొత్త సబ్ స్టేషన్ ద్వారా మేలు జరుగుతుందని తెలిపారు. దీనివలన కొన్ని లో వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయముతో పాటు గృహ అవసరాలకు దృష్టిలో ఉంచుకొని అధిక స్థాయి వోల్టేజ్ సామర్థ్యంతో నేడు 132/3 కెవి గన్నవరం విమానాశ్రయం విద్యుత్ ఉపకేంద్రాన్ని 31 కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పామన్నారు. గన్నవరం, విజయవాడ గ్రామీణ, కంకిపాడు మండలాల పరిధిలో గృహ సర్వీసులు 62 వేలు, వాణిజ్య సర్వీసులు 18, వేలు, పారిశ్రామిక సర్వీసులు 2 వేలు, వ్యవసాయ సర్వీసులు 6వేలు మొత్తం సుమారు 88 వేల సర్వీసులు లబ్ధి పొందుతున్నాయన్నారు. దీంతో గంగూరు విద్యుత్ ఉపకేంద్రంపై లోడ్ కూడా తగ్గుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఉద్దేశంతో ఉన్నారన్నారు. ఇందులో భాగంగానే ట్రాన్సేషన్ నష్టాలు రాకుండాలని రాకుండా ఉండేందుకు వాణిజ్య రంగాల్లో అవసరాలను గుర్తించి కొత్తగా విద్యుత్ ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. మల్లవల్లి పారిశ్రామిక వాడ, రామవరప్పాడు, బాపులపాడు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. తన నియోజకవర్గంలోని పురుషోత్తమ పట్నం 70 సంవత్సరాల కిందట స్వాతంత్రం రాకమునుపే విద్యుత్తు లైన్ ఉండేదని శాసనసభలో ప్రస్తావించామన్నారు.

## అంబటి కి ఘన నివాళులు.



**మచిలీపట్నం జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యుత్ శాఖలో 36 సంవత్సరాలు పని చేసి చేసి, 1104 యూనియన్ అధ్యక్షులుగా విద్యుత్ శాఖ ఉద్యోగుల హక్కులను కాపాడిన అంబటి వీరయ్య సేవలు మరువలేనివని సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు.. సోమవారం అంబటి వీరయ్య ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని భాస్కరపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు మన్ననలు పొంది విశాఖ పట్నం తుఫాను సందర్భంగా అత్యవసర విద్యుత్ సేవలు పునరుద్ధరించడంలో అంబటి సేవలు మరువలేనివి అని అన్నారు. ఉద్యోగాని కే వన్నె తెచ్చే విధంగా నీతి నిజాయితీతో ఉద్యోగ నిర్వహణ చేసిన అధికారిక మంచి పేరు సంపాదించారని అంబటి తన తదుపరి తరం ఉద్యోగులకు మార్గదర్శకుడని కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తోట సత్యనారాయణ, న్యాయవాది కంచర్లపల్లి దేవేంద్ర ప్రసాద్ కార్పొరేటర్ సి. నాగరాజు 12వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ పళనియ్యప్ప రెడ్డి కోటి, అంబటి వీరయ్య కుమారులు అంబటి రామకృష్ణ అంబటి రఘు, విద్యుత్ శాఖ మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు

## ప్రపంచ తెలుగు మహాసభల్లో గద్వాల సోమన్న "సూక్తి చంద్రిక "మరో పుస్తకావిష్కరణ




**గుంటూరు, జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న ‹సూక్తి చంద్రిక› మరో పుస్తకావిష్కరణ గుంటూరులో ఆంధ్ర సరస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో ఘనంగా జరిగింది. ప్రముఖ సాహితీకారుడు గుత్తికొండ సుబ్బారావు,ప్రసిద్ధ కవి డా. జి.వి. పూర్ణచందు, పెన్మేత్స సత్యనారాయణ మున్నగు వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం గమనార్హం. పిదప బహు గ్రంథకర్త, వక్త గద్వాల సోమన్నను శాలువా, తెలుగుతల్లి మెమొంటో,ప్రశంసాపత్రం, మెడల్ తో సత్కరించారు.

## రహదారిభద్రతమ నందరిబాధ్యత

- బందరు డిఎస్పి సిహెచ్ రాజా.




**మచిలీపట్నం జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు బందరు డిఎస్పి సిహెచ్ రాజా రోడ్డు భద్రతా మాసోత్సవాలు ( శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన కార్యక్రమం) సందర్భంగా బందరు కోనేరు సెంటర్లో ప్రజలకు, వాహన దారులకు సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు ,రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి, తక్కువ వేగంతో వాహనాలలో ప్రయాణించి సురక్షతంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తగు సూచనలు చేశారు. నూతనంగా అమలులోకి వచ్చిన మోటార్ వాహన చట్టం ద్వారా జరిమానాలు భారీగా పెరిగాయని గుర్తు చేస్తూ, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ట్రాఫిక్ చిహ్నాలను గుర్తుంచుకొని దానికి తగిన విధంగా వాహనాలను నడపాలని అన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ముఖ్యంగా ప్రజా రవాణా వాహన చోదకులు ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ అన్నారు. రాష్ట్రంలో ఇతర పట్టణాల కన్నా మచిలీపట్నం రోడ్లు విశాలంగా ఉంటాయని కానీ చిరు వ్యాపారస్తుల ఆక్రమణలు, అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడం వలన ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నున్న రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ మినిస్ట్రీస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం, జనవరి 4 (వార్తా ప్రభ ప్రతినిధి) :** కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ 2026 సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. నూతన సంవత్సరం ప్రారంభం మొదలుకొని సంవత్సరాంతం వరకు దేవుడి దివ్యమైన కాపుదల, భద్రత అందరికీ ఉండాలన్నారు. ప్రజలందరూ ప్రేమతత్వం, సహోదర భావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ సుమలత, పెద్దలు డేవిడ్ రాజు, బెనర్జీ, అమర్లింగేశ్వరరావు, ప్రభుదాస్, హరీష్, సత్య సాగర్, చంటి, విశ్వాసులు పాల్గొన్నారు

# చిత్తలూరులో యువకుడు అనుమానాస్పద మృతి



**చేజర్ల జనవరి 05 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన దస్తగిరి ట్రిల్లర్ వేస్తూ అనుకోని ప్రమాదంలో మృతి చెందినట్లు స్థానిక సమాచారం. వారి తోటకు కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఆయన బురదలో పడిపోయి ఉండటాన్ని కుటుంబ సభ్యులు గమనించారు.వెంటనే స్థానిక చేజర్ల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.మృతుడు పేరు దస్తగిరి గా చేజర్ల మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన దస్తగిరి ట్రిల్లర్ వేస్తూ అనుకోని ప్రమాదంలో మృతి చెందాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు దస్తగిరికి వివాహం కాగా ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన కేకే డీఎన్ కోళ్ల ఫారం నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు.ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుము కున్నాయి. గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.

# అలరించిన ఎర్ర సిందూరం ఎడబాయ్ తల్లి నాటకం





**హైదరాబాద్ జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ త్యాగరాయ గాన సభ లో ఘనంగా నిర్వహించిన డా వి డి రాజగోపాల్ రచించి, శ్రీ పల్లోలి శేఖర్ బాబు దర్శకత్వం లో ఎర్ర సింధూరం ఏడబాయె తల్లి! సాంఘిక నాటకం ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. డాక్టర్ శరత్ చంద్ర చక్కని సంగీతాన్ని అందించగ, ఉభయ తెలుగు రాష్ట్ర కళాకారుల 25 మంది పైగా నాటకంలో నటించడం జరిగింది. సీనియర్ కళాకారులు, రచయిత, దర్శకులు శతాధిక పురస్కారాల గ్రహీత డాక్టర్ వేము వందనం సురభి వంశ నటకిరీటి శ్రీమతి ప్రియాంక చెన్నమ్మ గా నటించగా ఆమె తండ్రి గా వేము వందనం నటనలో జీవించారు.73వ జన్మదినం రోజున 81వ(నాటకాలు,నాటికలు) ప్రదర్శన ఎంతో ఆనందాయకమని, చిక్కని అవకాశాన్ని అందించిన రచయిత డాక్టర్ రాజగోపాల్ కి వేము వందనం, అభిమానులు. శతాధిక ధన్యవాదములు తెలియజేశారు.

# నేడు గొల్లపల్లి లో వన్ మంత్-వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్

**ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోండి... తహశీల్దారు మస్తానయ్య**



**చేజర్ల జనవరి 05 (వార్తాప్రభ)** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 2026 జనవరి మాసములో ప్రతి మంగళవారం 06 న, 13 న, 20న మరియు 27 తేదీలలో అధికారులచే నిర్వహించు గ్రామ సమస్యల పరిష్కార వేదికను "మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గొల్లపల్లి గ్రామం" చేజర్ల మండలంలో నిర్వహించుటకు నిర్ణయించడం జరిగిందని మండల తహశీల్దారు ఆర్ మస్తానయ్య తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ భూ సంబంధిత సమస్యలపై మరియు ఇతర శాఖల సమస్యలపై దరఖాస్తులు సమర్పించి మీ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాన్ని పొందగలరని వారు పేర్కొన్నారు. ప్రజలు మరియు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్,

**పెనమలూరు , జనవరి 6( వార్తా ప్రభ ప్రతినిధి)**బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలో అవకాశాలు కల్పించేందుకు భవనాలు,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని నూతన పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు.పెనమలూరు నియోజకవర్గం , తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి బిజిఆర్ నగర్లో 23.5 లక్షల నిధులతో నూతన ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ,జిల్లా తెదేపా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యావ్యవస్థను పటిష్ట పరిచేలా భవిష్యత్తు నాయకులు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ క్షత్రస్థాయిలో మార్పులు తీసుకువస్తూ, బలహీనవర్గాల విద్యార్థులకు మెరుగైనవిద్యను అందించడంతో పాటు, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించే భాగంలో పాఠశాల భవనాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో పెనమలూరు నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో ప్రజలందరికీ సంక్షమం అభివృద్ధి అందించే అవకాశం వచ్చిందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.



# నైపుణ్య శిక్షణకై టాస్క్ ఓరియంటేషన్!!

**● ఉపాధికి, ఉద్యోగానికి బాసట టాస్క్ ● ప్రతి స్టూడెంట్ (గ్రూప్ యాక్టివిటీస్, ఇంటరాక్టివ్ సెషన్స్(లో పాల్గొనాలి ● స్కిల్ డెవలప్మెంట్ సద్వినియోగం చేసుకొని కెరీర్ డెవలప్ చేసుకోవాలి ● కరీంనగర్ ఐటి హబ్ రీజినల్ కోఆర్డినేటర్ గంగా ప్రసాద్ ● గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా**







**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**నైపుణ్య శిక్షణకై టాస్క్ ఓరియంటేషన్ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో దోహదం చేస్తాయని కరీంనగర్ ఐటి హబ్ రీజినల్ కోఆర్డినేటర్ గంగా ప్రసాద్, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీ.ఎస్.కే.సి.) ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టి.ఏ.ఎస్.కే.) ఉద్యోగార్థులు అయిన విద్యార్థుల కొరకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథి ఐటీ రీజినల్ కోఆర్డినేటర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉపాధికి, ఉద్యోగానికి బాసట టాస్క్ అని తెలిపారు. ప్రతి స్టూడెంట్ (గ్రూప్ యాక్టివిటీస్, ఇంటరాక్టివ్ సెషన్స్(లో పాల్గొనాలి అని తద్వారా అవగాహన పెరుగుతుంది అని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సద్వినియోగం చేసుకొని జాబ్ కెరీర్ డెవలప్ చేసుకోవాలి అని సూచించారు. ఓరియంటేషన్ కార్యక్రమాలు విద్యార్థులను కళాశాల వాతావరణానికి అలవాటు చేయడానికి, వారికి అవసరమైన నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ) నేర్పడానికి, ఉద్యోగావకాశాలను మెరుగుపరచడానికి నిర్వహించబడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, లెక్చరర్లు సుబ్బారావు, కిరణ్మయి, నరేష్, తిరుపతి, ఆంజనేయులు, రవీందర్, సురేష్, శ్రీదేవి, సమత, సతీష్, వి.నరేష్, స్రవంతి, రామకృష్ణ, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ 2.0 ద్వారా గ్రామీణ అభివృద్ధి

**గౌరవరం గ్రామంలో రూ.61 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు**

**సీసీ రోడ్లు, గోకులం షెడ్డుల ప్రారంభం ఉ నూతన రోడ్లకు శంకుస్థాపన**



**జగ్గయ్యపేట జనవరి 5 (వార్తప్రభ )**రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ , శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్లను, అలాగే రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను రఘురామ్ , తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం రూ.15 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గౌరవరం గ్రామంలో మొత్తంగా రూ.61 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామ మౌలిక వసతులను మరింత బలోపేతం చేయనున్నాయని, గ్రామ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో పనిచేస్తోంది. గతంలో నిర్లక్ష్యం చేయబడిన గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, మౌలిక వసతులు, సంక్షమ కార్యక్రమాలను ప్రజల గడపదాకా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అనే భావనతో పల్లె పండుగ 2.0 వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి వసతులు, పారిశుద్ధ్య పనులు విస్తృతంగా చేపడుతున్నాం.పశుపోషణను ప్రోత్సహించేందుకు గోకులం షెడ్డుల నిర్మాణం, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది.పేదలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను సమర్థవంతంగా అమలు చేస్తూ, గ్రామీణ ప్రజలకు స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పిస్తున్నాం. రైతుల సంక్షమానికి పెద్దపీట వేస్తూ సాగునీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి అవసరమైన మద్దతు చర్యలు తీసుకుంటున్నాం.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, వారికి రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం.విద్య, వైద్య రంగాల్లో కూడా గణనీయమైన మార్పులు తీసుకువచ్చి, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నాం.పట్టణాలకే కాకుండా గ్రామాలను కూడా సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షమ పథకాలు నిజమైన లబ్దిదారులకు చేరేలా పారదర్శక పరిపాలన అందిస్తున్నాం.రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చెందిన, సంక్షమంతో నిండిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజల ఆశీర్వాదాలతో ఈ ప్రయాణం కొనసాగుతుందని పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. నితిన్ ,జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ, ఏపీవో రామకృష్ణ,శేషగిరి, మహేష్, బుచ్చిబాబు, సయ్యద్ జాన్బాషా, కొప్పుల నాగేశ్వరరావు, కుక్కల జగదీష్, కొప్పుల రాము, బాజినీడి ధనమూర్తి, కోట వీర రాఘవయ్య, కొమ్మినేని వెంకటరావు, పఠాన్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగులో మాట్లాడితేనే భాషకు మనుగడ

**● పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ● పరిపాలన భాష తెలుగులోనే ఉండాలి● శుభలేఖలు తెలుగులోనే అచ్చు చేయించాలి ● తెలుగు వారు తెలుగులోనే మాట్లాడుకోవాలి ● పుష్ప గుచ్ఛాలు వద్దు పుస్తకం బహుమతిగా ఇవ్వండి ● ఉచిత బస్సులు ఎవ్వరు అడిగారు? ● ఉచిత విద్య వైద్యం ఇవ్వాలి ● కట్టు బొట్టు తెలుగు సంప్రదాయాలు కొనసాగించాలి తెలుగులోనే మాట్లాడతామని సంక్రాతికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేసుకోవాలి**




**గుంటూరు టౌన్ జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మానవ సంబంధాల్లో వ్యక్తీకరణ భాష అని, వీనుల విందైన సౌందర్యమైన తెలుగు భాష రామాయణ కాలం నుంచే ఉందని, తెలుగు వెలుగుకు అందరూ కృషి చేయాలని భారత పూర్వ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు కోరారు. ఏటుకూరులో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభల సమాపనోత్సవ సభ సోమవారం సాయంత్రం ఐదు గంటలకు జరిగింది. తెలుగు మాట్లాడకపోతే సంపూర్ణ మనుగడ ఉండదని, ప్రాణం వున్నా జీవం లేనట్లేనని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. తెలుగు వాడు తెలుగు మాట్లాడితే తెలుగు బతుకుతుందని ఆయన స్పష్టం చేశారు. పాలనా భాష తెలుగులోనే ఉండాలని, పథకాలకు తెలుగు పేర్లు పెట్టాలని ఆయన సూచించారు. అందమైన తెలుగు భాష ఆత్మ సింధువులాంటిదని అభివర్ణించారు. మాతృ దేశాన్ని, మాతృ భూమిని, మాతృ భాషను ప్రేమించకుంటే బతికివున్నా చనిపోయినట్లే అని ఆయన అన్నారు. తెలుగు పాఠశాల వీధి బడిలో చదువుకునే తాను ఉప రాష్ట్రపతి అయ్యానని, మాతృ భాషలో చదివిన వారే అత్యున్నత స్థానాల్లో ఉన్నారని, అందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ తాజా నిదర్శనమని వెంకయ్య నాయుడు వివరించారు. ఇంట్లో వీధిలో గుడిలో బడిలో అమ్మ భాష తెలుగు లోనే మాట్లాడుకోవాలని, భాష పోతే శ్వాస పోయినట్లేనని ఆయన చెప్పారు. భాష కోసం ఉద్యమించాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరు తెలుగు లోనే మాట్లాడితే భాషాభివృద్ధి జరుగుతుందన్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం కవులు కళాకారులు కృషి చేయాలని, మాతృ భాషను గౌరవించాలని కోరారు. పరాయి భాషను ద్వేషించక్కర లేదని, ప్రభుత్వం ఉత్తర్వులు మాతృ భాషలోనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సమాపనోత్సవ సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యే రవి కుమార్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, బాలకోటయ్య, బిజెపి అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, నటుడు సాయి కుమార్, మా శర్మ, దవేజీ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు. బోధన్ కు చెందిన ఫాతిమా భగవద్గితను ఐదు భాషల్లోకి అనువదించగా ఆ గ్రంథాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. తెలుగుదేలయన్న దేశం తెలుగు అంటూ గుమ్మడి గోపాలకృష్ణ పద్యగానంతో ఉర్రూతలూగించారు. నటుడు సాయి కుమార్ ను జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు. రెడ్ క్రాస్ చైర్మన్ వై. డి. రామారావు, సోమంచి విజయ్ కుమార్ లను సత్కరించారు.

# వార్తప్రభ క్యాలెండర్ ఆవిష్కరించిన శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 5 (వార్తా ప్రభ )** పట్టణం లోని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కార్యాలయం లో జనవరి 1 గురువారం నాడు వార్త ప్రభ దినపత్రిక క్యాలెండర్ ను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేసేలా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్తా ప్రభ దినపత్రిక పనిచేస్తుందని. మరియు ప్రజా సంక్షమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పాత్రికేయులు నిబద్ధతో పనిచేస్తున్నారని. జర్నలిజంలో విలువలు పెరిగేలా వార్తా ప్రభ దినపత్రిక పాత్రికేయులను తయారు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ జగ్గయ్యపేట కమిటీ వారు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్తా ప్రభ దినపత్రిక పాత్రికేయులు జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల రిపోర్టర్ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నియోజకవర్గ సెక్రెటరీ గద్దం రాంబాబు యాదవ్, పెనుగంచిప్రోలు మండల రిపోర్టర్ పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల రవికుమార్, జిల్లా నాయకులు కళ్యాణపు సూర్య ప్రకాష్ , బి నాగరాజు మరియు ఇతర పాత్రికేయులు పాల్గొన్నారు.

# గోపికా గీతం (తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురం - 21**



ఏత్రకలంగ శెదిరిపొంగి మీదళిప్ప
మాత్రాదే పాల్ శొరియుమ్ వళ్లల్ పెరుమ్ పశుక్కల్
ఆత్ర ప్పడైత్తాన్ మగనే ! యరివురాయ్
ఊత్రముడై యాయ్ ! పెరియాయ్ ! ఉలగినిల్
తోత్రమాయ్ నిన్ర శుడరే ! తుయిలెళాయ్
మాత్రారునక్కు వలితులైన్దు ఉన్ వా శర్కణ్
ఆత్రాదు వన్దు ఉన్నడి పణియు మాప్పోలే
పోత్రియామ్ వన్దోమ్ పుగళ్ న్దు ఏలోరెమ్బావాయ్.c

**వివరణ**: అభయదాత గోవిందుడు – శరణాగతి

ఈ పాశురంలో గొల్లభామలు శ్రీకృష్ణుని గొప్పతనాన్ని, తమ శరణాగతిని వివరిస్తూ మేల్కొలుపుతున్నారు.

**1. వళ్ళల్ పెరుమ్ పశుక్కల్ (దాతృత్వం గల ఆవులు):**cపాలు పితికే పాత్రలను పట్టుకోగానే, అవి నిండి పొర్లిపోయేలా (ఎదిరిపొంగి), ఎడతెగకుండా (మాత్రాదే) పాల వర్షం కురిపించే ఉదార స్వభావం కలిగిన పెద్ద పెద్ద ఆవుల మందలను... అపరిమితమైన సంపదగా కలిగిన నందగోపుని కుమారుడా (ఆత్ర ప్పడైత్తాన్ మగనే)! మేల్కొనుము.c

**2. దివ్య గుణ సంపన్నుడు:** ఓ జ్ఞాన స్వరూపుడా (అరివురాయ్)! ఆశ్రిత రక్షణలో స్థిరమైన దీక్ష కలిగినవాడా (ఊత్రముడైయాయ్)! గుణములలో అందరికంటే పెద్దవాడా (పెరియాయ్)! ఈ లోకంలో మా కళ్ళకు కనిపించే సాక్షత్తు ːదివ్య జ్యోతిః స్వరూపుడా (తోత్రమాయ్ నిన్ర శుడరే)! నిద్రలేవవయ్యా.c

**3. శత్రువుల ఓటమి – భక్తుల శరణాగతి:**cనీ పరాక్రమానికి తట్టుకోలేక నీ శత్రువులు (మాత్రార్), తమ బలగర్వాలను కోల్పోయి (వలితులైన్దు), వేరే గతిలేక (ఆత్రాదు) వచ్చి నీ వాకిట పడి నీ పాదాలకు నమస్కరించినట్లుగానే...మేము కూడా వచ్చాము! కానీ భయంతో కాదు, నీ గుణాలకు దాసులమై, నిన్ను స్తుతిస్తూ (పోత్రి), కీర్తిస్తూ (పుగళ్ న్దు) వచ్చాము. మమ్మల్ని కరుణించు.c

**సందేశం – సంపూర్ణ శరణాగతి**ఈ పాశురం భగవంతుని ముందు జీవుడు ఎలా నిలబడాలో తెలియజేస్తుంది.

**క్షర సమృద్ధి:** నందగోపుని ఆవులు యజమానిని చూడగానే ప్రేమతో పాలు కురిపిస్తాయి. అలాగే భగవంతుడు కూడా భక్తులను చూడగానే కరుణను వర్షిస్తాడు.

?జ్యోతి స్వరూపం: కృష్ణుడు కేవలం మనిషి కాదు, ఈ లోక అజ్ఞాన చీకట్లను పోగొట్టే దివ్య జ్యోతి.

?ద్వివిధ శరణాగతి: శత్రువులు భయంతో కాళ్ళపై పడతారు, భక్తులు ప్రేమతో కాళ్ళపై పడతారు. ఇద్దరూ ఆయన పాదాలనే ఆశ్రయిస్తారు. కానీ భక్తితో చేసే శరణాగతి మోక్షన్ని ఇస్తుంది.

**భక్తుల పిలుపు:**cఓ గోవిందా! శత్రువుల వలె భయంతో కాక, ప్రేమతో నీ పాదాలను ఆశ్రయించడానికి వచ్చాము. ఇప్పటివరకు మిమ్మల్ని చూడని శ్రద్ధతో, ఆర్తితో ఎదురుచూస్తున్నాము. నీ దివ్య దృష్టిని మాపై ప్రసరింపజేసి మమ్మల్ని ఆశీర్వదించు.c

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

**రచయిత: వై.ఎస్. యాదవ్,**

**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం వెన్నుముక

**రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు.**



**కలిదిండి జనవరి 5 (వార్తా ప్రభ)** ఉపాధి హామీ పథకం గ్రామాలలో అభివృద్ధికి వెన్నుముక లాంటిదని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఉపాధి లేక కుటుంబ పోషణకు ఇబ్బందులు పడకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తున్నామని తెలిపారు. కాలువలు, పంట మురుగు బోదులు శుభ్రపరిచి పూడిక తీసివేయడం ద్వారా రైతాంగానికి మేలు జరుగుతూ గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు.అలాగే కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ఉజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద గతంలో ఉన్న 100 పని దినాలను 125 పని దినాలుగా పెంచినట్లు వెల్లడించారు. దీని ద్వారా గ్రామీణ కార్మికులకు మరింత ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ గ్రామ సభలో గ్రామానికి అవసరమైన పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేసి, వాటిని ఉన్నతాధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని పాండురంగారావు, కొకా ఉమామహేశ్వర ధర్మారావు, మోకా నరసింహ స్వామి, పంచాయతీ కార్యదర్శి, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి లో రేషన్ బియ్యం స్వాధీనం



**మోపిదేవి జనవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అక్రమంగా నిల్వ ఉంచిన 1700 కిలోలు రేషన్ బియ్యాన్ని పోలీసులు మోపిదేవి లో స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మోపిదేవి గ్రామానికి చెందిన తొండపు సుబ్రహ్మణ్యం (మహిధర్) ఇంటి వద్ద అక్రమంగా బియ్యం ఉన్నట్లు సమాచారం వచ్చింది . ఎస్ఐ పి గౌతమ్ కుమార్ సిబ్బందితో దాడి చేసి అక్రమంగా నిల్వ ఉన్న 1700 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

## ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడంకోసమే రీ-సర్వే -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

● దాసుళ్లపాలెంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే






**మైలవరం,జనవరి 5 (వార్తాప్రభ) :** ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడంకోసమే రాష్ట్ర ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మైలవరం మండలంలోని దాసుళ్లపాలెం గ్రామంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సోమవారం రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అధికారిక చిహ్నామైన రాజముద్రతో భూమి యాజమాన్య హక్కులను ధ్రువీకరిస్తూ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ బుక్ ల పంపిణీ ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రీసర్వే తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకా లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి చేస్తామని, రైతులకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అందుకు అనుగుణంగా జనవరి 2 నుంచి పంపిణీకి కావాల్సిన నూతన పుస్తకాలను రెవెన్యూ శాఖ సిద్ధం చేసిందన్నారు. గతంలో ఇచ్చిన 21.86 లక్షల భూ హక్కు పత్రాల స్థానం లో రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కొత్త పాస్ బుక్స్ ను బయోమెట్రిక్ విధానం ద్వారా అందజేస్తున్నారని, దీని ద్వారా ఈ కేవైసీ పూర్తి కాని వారికి సమస్య లేకుండా ఉంటుందన్నారు. పుస్తకాలు అందాయంటూ లబ్ధిదారులతో సంతకాలు తీసుకోవడంతో పాటు ఇది ఒక రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన పాస్ పుస్తకాలు పంపిణీ సమయంలో కూడా పట్టాదారుని వివరాలు తప్పుగా నమోదైతే వాటిపై తక్షణ చర్యలకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ల లాగిన్ ద్వారా లబ్ధిదారుల ఆధార్, ఇతర వివరాల్ని పరిశీలించి పుస్తకాల్లోని తప్పుల్ని అక్కడికక్కడే సరిదిద్దేలా ఏర్పాట్లు చేశామన్నారు. భూమి విస్తీర్ణం తప్పుగా నమోదైనా, చనిపోయిన వారి పేరుతో పాసు పుస్తకాల విడుదలైన వాటిని సరి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దారియ, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల గాంధీ, జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, వీఆర్వో లు, ఎన్డీఏ కూటమి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియం 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తూ క్రీడల అభ్యున్నతికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి మీడియాతో మాట్లాడారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా కొత్త సంవత్సరంలో, క్రీడారంగ అభివృద్ధికి మరింత ముందుకు సాగుతామని అన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రత్యేక స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి, అనేక రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజికహిత కార్యక్రమాలను కూడా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలను విజయవంతంగా నిర్వహించామని, ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జాతీయ బాలికల కబడ్డీ పోటీల జయప్రదంకు సహకరించాలని ఎమ్మెల్యే రాము, యలవర్తి లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటీ సభ్యులు గుండిమెడ రాఘవేంద్రరావు, వల్లభనేని ప్రసాద్, మున్నలూరి లక్ష్మణరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య మరియు మేనేజరు యమ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టు ఘనత జగన్ దే - వైసీపీ నేత రమణారావు



**అమలాపురం,జనవరి 5 (వార్తాప్రభ) :** ఇతరులు చేసిన అభివృద్ధి పనులను తన ఖాతాలో వేసుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధహస్తుడని వైఎస్సార్ సీపీ అమలాపురం నియోజకవర్గ సీనియర్ నాయకులు కుంచే రమణారావు విమర్శించారు. గతంలో సెల్ఫోన్ కనిపెట్టింది తానేన ని, గూగుల్ను విశాఖకు తెచ్చింది తానేనని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిన చంద్రబాబు.. ఇప్పుడు భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలోనూ అదే క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ఒక ప్రకటనలో ఆరోపించారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణంలో సింహ భాగం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ హయాం లోనే జరిగిందని రమణారావు గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం రూ.900 కోట్లతో 2,751 ఎకరాల భూసేక రణను పూర్తి చేసిందని, రైతులకు ఎకరాకు రూ.28 లక్షల నుంచి రూ.36 లక్షల వరకు పరిహారం అందించిందన్నారు. డి-పట్టా భూములకు సైతం జిరాయితీ భూములతో సమానంగా పరిహారం చెల్లించి రైతులకు న్యాయం చేశారని తెలిపారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం వదిలేసిన 117 ఎకరాల భూ సేకరణను కూడా జగన్ ప్రభుత్వమే పూర్తి చేసిందన్నారు. నిర్వాసితులైన 376 కుటుంబాలకు రూ.80 కోట్లతో టౌన్షిప్ స్థాయి సౌకర్యాలతో కాలనీని ఏర్పాటు చేశారని, ఒక్కో కుటుంబానికి 5 సెంట్ల స్థలంతో పాటు రూ.8.70 లక్షల పరిహారం అందించారని చెప్పారు. అన్ని అనుమతులతో 2023 మే 3న భూమిపూజ నిర్వహించి, 3.8 కి. మీ రన్వే, రక్షణ గోడ నిర్మాణం, 6 లైన్ల అప్రోచ్ రోడ్డు పనులను వేగవంతం చేశారని వెల్లడించారు. 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబు కేవలం ఓట్ల కోసం అనుమతులు లేకుండానే కొబ్బరికాయ కొట్టి ప్రాజెక్టును గాలికి వదిలేశారని రమణారావు ఎద్దేవా చేశారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన నాటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని,ప్రస్తుత ట్రయల్ రన్ ఆ కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు ఇతరుల కష్టాన్ని తనదిగా చెప్పుకునే నైజాన్ని మానుకోవాలని హితవు పలికారు.

## దేశంలో విద్యుత్ ట్రూ డౌన్ చేసిన ఘనత.. కూటమి ప్రభుత్వానిదే..

● గత పాలకులు కమిషన్ల కాసుల కోసం రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం మోపారు.. గత ప్రభుత్వం తొమ్మిది సార్లు ప్రజలపై విద్యుత్ భారం మోపింది.. యూనిట్ రూ.1.50 తగ్గించి ఆక్వా రంగానికి చేయూతనిచ్చాం..



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ దేశంలోనే చారిత్రాత్మకం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఏలూరు రోడ్‌లోని టిడిపి (ప్రజావేదిక) కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ విద్యుత్ ట్రూ డౌన్ చేస్తూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మరో హామీని సీఎం చంద్రబాబు అమలు చేశారు. మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాన్ని.. పాలన చేతకాని జగన్ సర్వ నాశనం చేశారు. కాసుల కోసం కక్కుర్తి పడి జగన్ ఒ కో ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు ప్రజల మంచి కోసం హామీ ఇవ్వని కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. గత ప్రభుత్వం ఆక్వా రంగాన్ని సర్వనాశనం చేసిందని వారిపై యూనిట్ రూ 3.50 పెంచుతూ, ఆక్వా రైతులను కష్టపెట్టారు. సోలార్ పవర్ ఎనర్జీని సద్వినియోగం చేసుకోవడంలో కూటమి ప్రభుత్వం స్ట్రస్ అవుతుంది. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు సోలార్ విద్యుత్ లో రాయితీలు ఇస్తున్నాం. ప్రణాళిక ప్రకారం పరిపాలన ఉంటే ఎంత సాధించవచ్చు చంద్రబాబు చూపిస్తున్నారు. దేశం మొత్తం చంద్రబాబు పాలనను చూసి అనుసరిస్తున్నారు. ట్రూ డౌన్ చేసి.. ప్రజలకు విద్యుత్ భారం తగ్గించిన సీఎం చంద్రబాబు ధన్యవాదాలు. ప్రజలకు మంచి చేయడంలో కూటమి ప్రభుత్వం మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షస్తున్నాను.. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యాడ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పెద్దు వీరభద్రరావు, దేవేంద్రుడు, వంగపండు ఆదినారాయరాయణ, మురాల నరేష్, తదితర నాయకులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## జయలక్ష్మి ఇంజనీరింగ్ వర్క్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** గుడివాడ కోతి బొమ్మ సెంటర్లోని జయలక్ష్మ ఇంజనీరింగ్ వర్క్స్ కార్యాలయంలో ఏపీ ఫోరం మిషనరీ అండ్ ఇంప్లిమెంట్స్ మ్యానుఫ్యాక్చరర్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం రామ్మోహన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం ఆంగ్ల క్యాలెండర్ ను మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్ల తయారీలో పేరుగాంచిన గుడివాడ పట్టణం గతంలో దేశంలోని పలు ప్రాంతాలకు వ్యవసాయ ఉపకరణాలు రవాణా చేసేవారని ప్రస్తుత పరిస్థితుల్లో పరిశ్రమ కుంటుబడటంతో, పరిశ్రమ యాజమాన్యం మరియు వర్కర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి మంత్రి కన్నబాబు తో మాట్లాడి పరిశ్రమకు కొంత నిధులు సమకూర్చడం జరిగిందని, ప్రస్తుత పరిస్థితుల్లో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక పరిశ్రమ కార్మికులు సతమతమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, పొట్లూరి కృష్ణారావు, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎం జాన్ విక్టర్, పెయ్యల ఆదాము, రేమల్లి నీలాకాంత్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, బెన్నీ, షేక్ సయ్యద్, ఎస్ కే బాజీ, కరిముల్లా బేగ్, రమీజా, సురేఖ, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మ, గుదే రవి, గంటా సురేష్, తోట సాయి, గుళ్ళపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత గుడివాడ శాఖ అధ్వర్యంలో షోలాపూర్ దుప్పట్లు పంపిణీ..



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** సోమవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చలికాలాన్ని పురస్కరించుకొని గుడివాడలోని గుడ్ మెన్ పేటలో గల కోతి బొమ్మ సెంటర్ ప్రాంతము నందు గల బాబు జగ్జీవన్ విగ్రహం వాటర్ ట్యాంక్ వద్ద పేదలకు అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో షోలాపూర్ దుప్పట్లు 60 మందికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ వేణుగోపాల రావు ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మ సెక్రటరీ నందమూరి పద్మజ, కోశాధికారి రాధాకృష్ణ జాయింట్ సెక్రటరీ చలువది వెంకటమోహన్ రావు నాగేశ్వర శర్మ ఇతర సభ్యులు అలాగే గుడ్ మెన్ పేట టిడిపి సీనియర్ నాయకుడు కంచర్ల సుధాకర్ నేతృత్వంలో స్థానికులు సుందరయ్య, యోహాను, శాంతారావు మాణిక్యాలరావు కంచర్ల సురేష్ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో డ్రైనేజీ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ మనోహర్ పరిశీలన



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** పురపాలక సంఘ పరిధిలోని 19వ వార్డులో పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదు లపై ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలను పరిశీలించేందుకు మున్సిపల్ కమిషనర్ యస్ మనోహర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని డ్రైనేజీ ప్రవాహాన్ని పరిశీలించి, మురుగు నీటి సక్రమ ప్రవాహానికి ఆటంకంగా ఉన్న సమస్యలను గమనించారు. ప్రాంతంలో డ్రైనేజీ నీరు సరిగా బయటకు వెళ్లక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కమిషనర్ అధికారులతో చర్చించారు. శాశ్వత పరిష్కారంగా కొత్త డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయ నివేదిక (ఎస్టిమేషన్) సిద్ధం చేయాలని వార్డు అమినిటీస్ సెక్రటరీకి ఆయన ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా తాత్కాలిక ఉపశమనం కల్పించే దిశగా డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తూ డీ-సిల్టింగ్ పనులు వెంటనే చేపట్టాలని శానిటేషన్ సెక్రటరీకి సూచించారు. పని కూడా చేపట్టి పూర్తి చేసారు.. ఈ తనిఖీ సందర్భంగా కమిషనర్ ఎస్. మనోహర్ స్థానిక నివాసితులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ సిబంధి, శానిటేషన్ సిబంధి, టౌన్ ప్లానింగ్ సిబంధి మరియు ఇతర మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు బీజేపీలో చేరుతున్నారనీ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు అన్నారు. కృష్ణాజిల్లా బిజెపి మరియు గుడివాడ బిజెపి ఆధ్వర్యంలో వార్డు పర్యటన నిమిత్తం 17వ వార్డు నందు ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షమ పథకాలకు ఆకర్షితులై వార్డు సభ్యురాలైన దుగ్గి నాగ దుర్గ కుమారి నాయకత్వంలో కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు కావేటి కనకదుర్గ ప్రసాద్, ముక్కపాటి సాయి ఆధ్వర్యంలో సుమారు 25 మంది భారతీయ జనతా పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీ వార్డు సమస్యలు ఏమైనా సరే మన మిత్రపక్షమైన అధికార పార్టీ నాయకులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు పి వీరభద్రరావు జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు కొత్త కిరణ్ మాజీ పట్టణం ప్రధాన కార్యదర్శి గుంజ సతీష్ ఎం స్వాతి సీనియర్ మహిళా నాయకురాలు జయలక్ష్మ ఉమా పార్వతీశ్వరం, పి రాధా కుమారి, మణికంఠ, శివమ్మ, వెంకటేశ్వరరావు పెద్దబాబు, పి లుదియా తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుకు..

● మున్సిపల్ కమీషరు మనోహర్‌కు బిజెపీ గుడివాడ నాయకుల వినతిపత్రం..



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ అభివృద్ధి పథకంలో పబ్లిక్ టాయిలెట్స్ సౌకర్యం కలిగించాలని మున్సిపల్ కమిషనర్ కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన గుడివాడ పట్టణ బిజెపి నాయకులు.. ! ఈ సందర్భంగా గుడివాడ బిజెపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) మాట్లాడుతూ శాసనసభ్యులు వెనిగండ్ల రాము సహకారంతో గుడివాడ పట్టణ అభివృద్ధి కార్యక్రమం భాగంగా గుడివాడ పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని స్పందన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యంగా గుడివాడ పట్టణ అభివృద్ధికి పాటుపడుతున్న వెనిగండ్ల రాము కి మరియు ప్రభుత్వ అధికారులకు గుడివాడ పట్టణ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదములు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షులు కె. వెంకటేష్, కొత్త చలపతి, లంక రాంబాబు, గుడివాడ పట్టణ మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా సమేత శ్రీ కృష్ణ స్వామికి తులాభారం



**ప్రొద్దుటూరు,జనవరి 5 (వార్తాప్రభ) :** ప్రొద్దుటూరు శ్రీకృష్ణా లయంలో ధనుర్మాసం తిరుప్పావై 20వ రోజున గోదా సమేత శ్రీ కృష్ణ స్వామికి తులాభారం కార్యక్రమం జరిగినది. ఈ తులాభారంలో భక్తులు విశేషంగా పాల్గొని తమ శక్తి మేరకు బంగారం అనగా బెల్లం తెచ్చి స్వామివారికి తులాభారం చేసినారు. ఈ తులాభారం కార్యక్రమము శ్రీకృష్ణాలయం యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్ దంపతులు పాల్గొన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పామిడి రామసుబ్బన్న యాదవ్ ,సంఘం. కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు. భక్తులందరికీ ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయబడినది...

## వీబీ- జీ రామ్ జీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి-లంక రామకృష్ణ

-కుంటముక్కలలో వీబీ- జీ రామ్ జీ పథకంపై గ్రామ సభ





**జి.కొండూరు,జనవరి 5 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఎన్డీఏ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ-జీ రామ్ జీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జి.కొండూరు మండల మాజీ ప్రధాన కార్యదర్శి,మిల్క్ సొసైటీ అధ్యక్షులు లంక రామకృష్ణ వర ప్రసాద్ కోరారు. వికసిత్ భారత్- 2047 మిషన్ లో భాగంగా మండలం లోని వెల్వడం గ్రామంలో వీబీ- జీ రామ్ జీ పథకంపై ఏ పి వొ భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించా రు. ఈ గ్రామసభ కు లంక రామకృష్ణ వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ జి.కొండూరు మండలం ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు, కుంటముక్కల పిఏసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం ద్వారా గ్రామంలో గుర్తించిన పనులు, కూలీలకు కల్పించే మౌలిక సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎ సుధాకర్,ఉపాధి హామీ కూలీలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడివాడలో లక్ష్మీ గణపతి హెూమం..



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** గుడివాడ పట్నం మెయిన్ రోడ్ లో వేంచేసియున్నా శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల ఆరోవ తేది మంగళవారం సంకటహర చతుర్థి శ్రీ లక్ష్మ గణపతి హెూమం పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈఓ వై శ్రీనివాసరావు, చైర్మన్ సాయన రాజేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పూజా కార్యక్రమం లో పాల్గొనే దంపతులు 516 రూపాయలు చెల్లించి తమ యొక్క గోత్రనామాలు ఒకరోజు ముందుగా దేవస్థానం ఆఫీస్ వద్ద నమోదు చేయించుకోవలసినదిగా ఈ సందర్భంగా సదరు ప్రకటనలో కోరారు.

## గుడివాడ మండల పరిధిలో గ్రామ గ్రామాన బిజెపి కార్యక్రమాలు



**గుడివాడ,జనవరి 5 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడు గ్రామం లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యల గురించి ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకొని పార్టీ చేస్తున్న సంక్షమ పథకాల గురించి వివరించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ మండల అధ్యక్షులు దివి తేజ మాణిక్యం, సీనియర్ నాయకులు శీలం శంకర్ రావు, జిల్లా నాయకులు మేక శ్రీనివాస్ రావు, మండల నాయకులు దేవరకొండ కృష్ణా, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలల్లోనూ రానించాలి -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

● కుంటముక్కల అంబేద్కర్ గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ● లక్ష రూపాయల విలువైన స్పోర్ట్స్ కిట్ ను గురుకుల విద్యార్థినులకు అందజేసిన ఎమ్మెల్యే



**జి.కొండూరు,జనవరి 5 (వార్తాప్రభ) :** విద్యతో పాటు క్రీడలల్లోనూ రానించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. జి.కొండూరు మండలం లోని కుంటముక్కల గ్రామ శివారు డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులాన్ని ఎమ్మెల్యే వెంకట కృష్ణ ప్రసాద్ సోమవారం సందర్శించారు. విద్యార్థిను లతో ఆత్మీయంగా మాట్లాడి వారి విద్యా, క్రీడల్లో చూపుతున్న ప్రతిభపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే విద్యార్థినుల శారీరక ఆరోగ్యం మరియు క్రీడాలలో నైపుణ్యాల అభివృద్ధి కోసం లక్ష రూపాయల విలువైన స్పోర్ట్స్ కిట్‌ను గురుకుల విద్యార్థినులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాలా మౌలిక సదుపాయాలు అందించి, వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల సమన్వయ అధికారి ఏ.మురళికృష్ణ , ప్రిన్సిపాల్_. బ్యూల, ఉపాధ్యాయినులు, గురుకులం సిబ్బంది, స్థానిక కూటమి నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పనిదినాలు

- పథకం అమల్లో జవాబుదారీతనం, పారదర్శకత
- వీబీ జీ రామ్ జీ తో ఉపాధికి మరింత గ్యారంటీ
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు




**మైలవరం,జనవరి 5 (వార్తాప్రభ) :** ఇకనుంచి ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పిస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో వీబీ- జీ రామ్ జీ పథకంపై సోమవారం గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి ధర్మరాజు ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ వికసిత్ భారత్- 2047 మిషన్ లక్ష్యలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఆధునిక గ్రామీణ అవసరాలకు తగినట్లుగా పాత పథకం(మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం)లో మార్పులు చేసి వీబీ- జీ రామ్ జీ పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. దీని ద్వారా వారి ఆదాయాన్ని 25 శాతం పెంచుతుం దన్నారు. ఈ పథకం చెరువులు, కుంటల వంటి నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. డిజిటల్ హాజరు, కూలీలకు నేరుగా వేతనాల చెల్లింపు, డాటా ఆధారిత ప్రణాళికల ద్వారా జవాబుదారీతనాన్ని పెంచుతుందన్నారు. పంటలు వేసే, కోసే కాలాల్లో రైతులకు కూలీల కొరత రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల పాటు పనులును నిలిపివేసే అవకాశం ఈ పథకం కల్పిస్తుందన్నారు. అవినీతి నిరోధానికి, మోసాలను గుర్తించేందుకు కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థతో పథకంపై పర్యవేక్షణకు కేంద్ర, రాష్ట్రాల సంయుక్త స్టీరింగ్ కమిటీ ఉంటుందన్నారు. ఈ పథకంపై గ్రామ పంచాయతీ పర్యవేక్షణ అధికారాలను విస్తృతం చేయటంతో పాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. తద్వారా పథకం అమలులో పారదర్శకత ఉంటుందని తెలిపారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో పి.అనురాధ, తెలుదేశం పార్టీ నాయకులు కోమటి సుధాకర్,మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),మాజీ వైస్ ఎంపీపీ ఇనుగంటి శోభన్ బాబు,వైస్ ఎంపీపీ రత్నబాబు, జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షలు శీలం బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుపతమ్మ రంగుల ఉత్సవం..




**పెనుగంచిప్రోలు, జనవరి 5 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ రంగుల ఉత్సవం పెనుగంచిప్రోలు లో సోమవారం ఉదయం 6. 11 నిమిషాల నుండి సాయంత్రం వరకు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మి షా ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులంతా వారి వారి బాధ్యతను సక్రమంగా నిర్వహించిన్నారు. అనవాయితీ గా వస్తున్నా ఆచారం ప్రకారం రెండు సంవత్సరాల కు ఒక సారి జగ్గయ్యపేట రంగుల మండపం కు అమ్మ వారిని సహదేవాతామూర్తులను తీసుకు వెళుంటారు. అసందర్భంగా సోమవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ ఆధ్వర్యంలో అమ్మ వారి రంగుల ఉత్సవం ప్రారంభం అయినది. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ చుంచు రమేష్, డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈ ఓ. బి. మహేశ్వ ర రెడ్డి, ప్రధాన అర్చకులు మార్రెబోయిన గోపిబాబు, వేద పండితుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రంగుల ఉత్సవం సోమవారం తెల్ల వారు జామునుంచే వైభవంగా ప్రారంభం అయినది. పాపమాంబ వంశీయులు రాసి బోనం మేళతాలాలు మంగళ వాయిద్యాలు మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాతామూర్తు లకు సమర్పంచి న్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల నుండి ప్రతి పల్లె నుండి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. అమ్మ వారికి వారలు పోస్తూ హారతులు ఇస్తూ కొబ్బరికాయలు కొట్టి, రంగుల కు జగ్గయ్యపేట వెళ్లి రమ్మని వీడ్కోలు పలికారు. ఆలయ మాజీ చైర్మన్ నూతల పాటి చెన్న కేశవరావు సౌజన్యం, కేరళ నృత్యాలు,బనిడోళ్లు,బ్యాండ్ మేళాలు, కొమ్ము అయి ద్యాలు, కోలాటాలు. వివిద దేవతా మూర్తు ల వేశాదరణాలతో భక్తులను అలరింప జేశారు. సాయంత్రం,5 గంటలకు పెద్ద యాపాచెట్ల వద్ద వున్న అమ్మ వారి విశ్రాంతి మందిరం కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేశ్వర రెడ్డి, కమిటీ చైర్మన్ చుంచు రమేష్, నందిగామ ఏ సి పి తిలక్, జగ్గయ్యపేట సి ఐ. వెంకటేశ్వరావు,నందిగామ సి ఐ. లక్ష్మ నాయు డు,ఎస్ ఐ అర్జున్, ఆలయ ఏ ఈ ఓ జంగం శ్రీనివాసరావు,ఈఈ రమా,సూపర్ డెంట్ రాజు, నాగేశ్వరరావు, ఏ ఇ. రాజు, అరవింద్. గ్రామ పెద్దలు చింతల సీతారామయ్య, ఆలయ మాజీ చైర్మన్లు కాకాని శ్రీనివాసరరావు, వాసిరెడ్డి బేనార్జీ,లగడపాటి వెంకటేశ్వర్రావు,గింజుపల్లి. గోపినాద్,మాదినేని విక్రమ్, వెంకట్రావు, కొత్తపల్లి సతీష్ కుమార్,నల్లమోలు వర ప్రసాద్, కొమరగిరి రఘు రామారావు, కాకాని బ్రాహ్మం,కొల్లా రఘు రామయ్య,లగడపాటి ప్రవీణ్,ఊ ట్ల నాగేశ్వర రావు,కాకాని హరి,కమిటీ సభ్యులు,ప్రభుత్వ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

# బేడ(బుడ్గ) జంగం కమ్యూనిటీ సమస్యలు పరిష్కరిస్తాం..

- బేడ(బుడ్గ) జంగం కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎస్ జవహార్




**పెదన,జనవరి 5 (వార్తాప్రభ) :** బేడ(బుడ్గ) జంగం కమ్యూనిటీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి ఎస్ జవహర్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ బండి రామకృష్ణతో కలసి పెడన పట్టణం 10వ వార్డులోని రాజీవ్ నగర్ లో నూతనంగా నిర్మించిన బేడ(బుడ్గ) జంగం కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడు తూ బేడ(బుడ్గ) జంగం కమ్యూనిటీ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ కులాలుగా పరిగణించబడ్డారని అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వారు కుల ధృవీకరణ పత్రాలు పొందలేకపోవడం బాధాకరమన్నారు. దీనివల్ల వారు విద్యావకాశాలతో పాటు ఇతర రంగాలలో ఎంతో నష్టపోతున్నారని దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకుని శాశ్వత పరిష్కారం పొందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బేడ(బుడ్గ) జంగం కమ్యూనిటీ హక్కుల కోసం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యలమర్తి మధు ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేస్తూ వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా నిధులు కోసం ఎవరిని అభ్యర్థించకుండా కుల సంఘస్తులే సొంతగా కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బేడ(బుడ్గ) జంగం కమ్యూనిటీకి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయకపోవడం ప్రధాన సమస్యగా ఉందని దీనివలన ప్రభుత్వ పథకాలు పొందడంలోవిద్యా అవకాశాల్లో ఆటంకంగా మారిందని పేర్కొన్నారు. గతంలో ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని గుర్తు చేస్తూ మరల ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తలెత్తే ఎలాంటి సమస్యకైనా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం పెన్షన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి సంక్షమ పథకాలను అమలు చేస్తూ సూపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బేడ బుడ్గ జంగం కమ్యూనిటీ రాష్ట్ర అధ్యక్షుడు యలమర్తి మధు పెడన మున్సిపల్ వైస్ చైర్మన్ బైలపాటి జ్యోతి పదో వార్డు పార్టీ ఇంచార్జ్ వంకా ప్రసాద్ కుల సంఘ నాయకులు పస్తం వాకలయ్య, కూటమి నాయకులు కొండపల్లి దుర్గారావు దాసరి సత్యనారాయణ డెక్కల శ్యామలయ్య, కమ్మగట్టి బాబు తదితర నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**తిరువూరు,జనవరి 5 (వార్తాప్రభ) :** తిరువూరు వైష్ణవి ఆర్థోపెడిక్ హాస్పటల్ డాక్టర్ భాను తేజ ఆధ్వర్యంలో హాస్పిటల్ ఆవరణములో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు మెడికల్ క్యాంపులో షుగర్ బిపి థైరాయిడ్ ఈసీజీ మొదలగు పరీక్షలు మెడికల్ క్యాంపుకు వచ్చిన వారికి ఉచితంగా అందించారు ఈ మెడికల్ క్యాంప్ ఆరు రేపు ఎల్లుండి అనగా ఆరు ఏడు తారీఖులలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని డాక్టర్ భాను తేజ తెలిపారు







విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షత్రంలో ఈ నెల 8 వ తేదీన జరగనున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల 20 వ మహాసభ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి గృహ నిర్మాణ,సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నీ ఆహ్వానించిన యూనియన్ జనరల్ సెక్రటరీ ముప్పసాని రామకృష్ణ, సంఘ నాయకులు మాధవ్, రమణ లతో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్

-విజయవాడ,జనవరి 5 (వార్తాప్రభ) :

# వెల్వడంలో సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు




**మైలవరం,జనవరి 5 (వార్తాప్రభ) :** పి-4 కార్యక్రమంలో భాగంగా మైలవరం మండలంలోని వెల్వడం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు, విద్యాదాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి తమ సొంత నిధులు సుమారు 1 కోటి రూపాయ లతో నిర్మించిన సిమెంట్ రహదారులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ వెల్వడం గ్రామాభివృద్ధికి హనిమిరెడ్డి చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ప్రవాసాంధ్రులు వారి స్వగ్రామాల్లో పి-4 కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. అనంతరం వెల్వడం లోని డాక్టర్ హనిమిరెడ్డి నివాసంలో గ్రామస్తులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు, లయన్ ఎస్.వి నివృతరావు,లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి ,టీడీపీ నాయకులు కోమటి సుధాకర్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),ఎంపీడివో పి.అనురాధ, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం,జనవరి 5 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్.ఓ.సిలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు లబ్దిదారులకు సోమవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ తాజాగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు1485 మందికి రూ.12.29 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 79 మందికి రూ.87 లక్షల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిలో 38 మందికి రూ.21.20 లక్షలు రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు కాగా, 41 మందికి రూ.65.80 లక్షలు ఎల్.ఓ.సీల రూపంలో మంజూరు అయినట్లు వివరించారు. మైలవరం మండల పరిధి లో 12 మందికి రూ.5.60 లక్షలు మంజూరు అయినట్లు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి క్షత్రంలో భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ మహా నైవేద్య ప్రసాదాల వితరణ




**పెదన,జనవరి 5 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షలు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) పర్యవేక్షణలో కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన శ్రీ వాసవి మహిళా మండలి వారి సహకారంతో స్థానిక శ్రీ వాసవి క్షత్రములోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నందు ధనుర్మాస మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ధనుర్మాసం నెల రోజులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకములను శ్రీ వాసవి క్షత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని డా. కొల్లూరి అన్నారు. ఈ సందర్భంగా కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన, శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు సహస్ర దీపాల అలంకరణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించి తిరుప్పావై గోవింద నామాలు విష్ణు సహస్రనామం సౌందర్యలహరి పారాయణలను అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఆరు రకములు ప్రసాదముల మహా నైవేద్యాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సమర్పించారు. వేకువ జాము నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు జై వాసవి జై జై వాసవి గోవింద నామస్మరణతో శ్రీ వాసవి క్షత్రం ఆలయం మారు మ్రోగింది ఈ సందర్భంగా ధనుర్మాసం నెల రోజులు పూజలు నిర్వహించే వారితోపాటు భక్తులు 400 మంది పాల్గొని పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన 6 రకముల మహా నైవేద్య ప్రసాదములను స్వీకరించారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షలు దేసు శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షరాలు మామిడి సావిత్రి కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షరాలు కొమ్మూరి విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కవులూరు లో రేపు ప్రజా దర్బార్

- పల్లెపండుగ-2.0 లో వెల్ నెస్ హెల్త్ సెంటర్లు, సి సి రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**జి.కొండూరు,జనవరి 5 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో ఈ నెల 7వ తేదీ బుధవారం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించ డం జరుగుతుందని స్థానిక ఎంపీడివో బి.వి. రామకృష్ణ నాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలియజేశారు. జి.కొండూరు మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులందరూ హాజరు కావలసినది గా ఎంపీడివో కోరారు. ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రారంభానికి ముందు పల్లెపండుగ-2.0 లో భాగంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు జనవరి 7వ తేదీ మండలంలోని వివిధ గ్రామాల లో వెల్ నెస్ హెల్త్ సెంటర్లకు సి.సి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 08.00 లకు గంగినేనిపాలెం గ్రామంలో వెల్ నెస్ హెల్త్ సెంటర్ శంకుస్థాపన, ఉదయం 08.30 నిలకు గంగినేనిపాలెం గ్రామంలో రూ.25 లక్షల అంచనాతో 02 సి.సి.రోడ్లకు శంకుస్థాపన చేస్తారని ఎంపీడివో ప్రకటనలో తెలిపారు. అలాగే ఉదయం 09.00 లకు జి.కొండూరు గ్రామంలో వెల్ నెస్ హెల్త్ సెంటర్ శంకుస్థాపన,ఉదయం 09.30 నిలకు జి.కొండూరు గ్రామంలోనే రూ.20 లక్షల అంచనాతో సి.సి.రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని, ఉదయం 10.00 లకు కవులూరు గ్రామంలో వెల్ నెస్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

# వంగవీటి రంగా కాపు కళ్యాణ మంటపం కమిటీ చైర్మన్ గా మారుబోయిన కోటేశ్వరరావు



**హనుమాన్ జంక్షన్,జనవరి 5 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఇందిరానగర్ లో 2 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వంగవీటి మోహనరంగా కాపు కళ్యాణమండపం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారబోయిన కోటేశ్వరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ చైర్మన్ గా ప్రముఖ డాక్టర్,పేదల పాలిట పెన్నిధి డాక్టర్ దుట్టా రామచంద్రరావు ను ఎన్నుకున్నారు. కో-చైర్మన్ గా దుట్టా శివన్నారాయణ,కన్వీనర్ గా చోడే లక్ష్మణరావు డైరెక్టర్లు గా నరహరశెట్టి శ్రీధర్,మత్తి సాంబశివరావు నూలు నరసింహారావు,వడ్డి త్రివేణి కుమార్, అప్పన కనకదుర్గా ప్రసాద్ కేతినీడి జయనేంద్ర కుమార్,,తోట శ్రీరామ్,వడ్డి నాగేశ్వరరావు,మజ్జి అప్పాజీ ,నూకల బాలాజి,చిన్నాల గణి బాబు,గరికిపాటి నాగేశ్వరరావు,అడపా వంశీ,నక్కా బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188